



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 267 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 15 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# అవినీతిని సహించేది లేదు

- రుజువైతే చర్యలు తప్పవు
- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం
- 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ**

ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో




# సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

- వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
- 'తల్లికి వందనం' నిధులపై చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని లోకేశ్ సవాల్
- గడువు ముగిసినా జగన్ రుజువులు చూపలేదని, క్షమాపణ చెప్పలేదని వెల్లడి
- చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- శరణమా, న్యాయ సమరమా తేల్చుకోవాలని జగన్‌కు సూచన

**అమరావతి**

ఏపీ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై సవాల్ విసిరితే స్పందన కరవైందని, ఇది ఆయన వైఖరికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు. "సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!" అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ గారికి అలవాటు. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని ఛాలెంజ్ చేసాను. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ - మిగతా3లో



# ఇరాన్ గగనతలంపై మాదే ఆధిపత్యం... ఇక తప్పించుకోలేరు

- టెహ్రాన్‌పై గగనతలంలో తమకు ఎదురులేదన్న ఇజ్రాయెల్
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేశామని ప్రకటన
- 70కి పైగా ఫైటర్ జెట్లతో ఇరాన్‌పై రెండున్నర గంటలపాటు దాడులు
- అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆపరేషన్
- ఈ దాడులతో ఇరాన్ అణు కార్యక్రమం ఏళ్లపాటు ఆలస్యం: ఐడీఎఫ్
- టెహ్రాన్‌కు ఇకపై రక్షణ లేదన్న ఇజ్రాయెల్ సైన్యం



# ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ పెద్దల సమావేశం వాయిదా

- జూన్ 15న సాయంత్రం 4 గంటలకు భేటీ అంటూ ఇటీవల వార్తలు
- ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరగాల్సిన మీటింగ్
- షూటింగ్‌ల వల్ల పలువురు ప్రముఖులు అందుబాటులో లేకపోవడమే కారణం
- ముఖ్యమైన పెద్దలు కూడా హాజరుకాలేని పరిస్థితి


# మంత్రి లోకేశ్‌పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా.




- జగన్ కు మంత్రి సవిత సవాల్
- ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపు
- గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయింపు
- టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం : మంత్రి సవిత

**అమరావతి**

తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో - మిగతా2లో



# 'దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలమవుతుంది'

- ఇజ్రాయెల్ రక్షణ మంత్రి హెచ్చరిక
- పౌర నివాసాలపై దాడులు చేసి..వారికి హాని తలపెట్టాలని చూస్తే..ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధం: ఐడీఎఫ్



# జీ-7 సదస్సుకు హాజరుకానున్న ప్రధాని

- సైప్రస్, కెనడా క్రొయేషియా దేశాలలో ఐదురోజులపాటు పర్యటించనున్నారు
- కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా వెల్లడి
- దాదాపు రెండు దశాబ్దాల తరువాత అక్కడ పర్యటించనున్న మోదీనే



# నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్..

- ప్రమాదానికి ముందు పైలెట్ చివరి మాటలు ఇవే..
- 'విమానంలో పవర్ లేదు. నో థ్రస్ట్.
- థ్రస్ట్ అంటే విమానాన్ని ముందుకు నడిపే శక్తి
- ఇది విమానం ఇంజిన్‌లు లేదా ప్రొపెల్లర్‌ల ద్వారా ఉత్పత్తి అవుతుంది




# చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలన చూస్తున్నాం
- ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారు.

# జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు పారిపోయారు

- విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నాం
- స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం
- మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారు
- దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదు
- మంత్రి కొలుసు పార్థసారథి




**అమరావతి:**

గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు మంత్రి కొలుసు పార్థసారథి. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు - మిగతా2లో



# ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

- ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారుల వెల్లడి
- బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ సమాచారం
- ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్

# మంత్రి లోకేశ్ పై ఆరోపణలు నిరూపిస్తే.. రాజీనామా చేస్తా...

-మొదటిపేజీ తరువాయి




జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణానికి చెందిన అంజనప్ప, ఈశ్వరమ్మ దంపతులకు అయిదురు సంతానం ఉంటే, వారందరికీ కలిపి రూ.65 వేల జమయ్యాయని తెలిపారు. అదే జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో నలుగురు విద్యార్థులకు రూ.52 వేలు జమయ్యాంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని చూపారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఫోన్లు చేసి సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు చెబుతున్నారని మంత్రి సవిత తెలిపారు.

**వైసీపీ కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయింపు**

తల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గురు పిల్లులున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022-23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో అదనంగా 24,65,199 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింప జేశామన్నారు. గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.3,205 కోట్లు కేటాయించామన్నారు.

**టీడీపీతోనే విద్యకు ప్రాధాన్యం**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని మంత్రి సవిత గుర్తు చేశారు. తల్లికి వందనం పథకంతో పాటు పాఠశాలల ప్రారంభం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కో కిట్టు విలువ రూ.2,279లని, ఆ కిట్టులో పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫారం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు కడుపు నింపడమే కాదు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నారన్నారు. గత వైసీపీ హయాంలో పాఠశాలలు, వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉన్న ముతక బియ్యాన్ని సరఫరా చేశారని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం అమలుచేస్తున్నామన్నారు. 2014-19లోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశామని, జగన్ రెడ్డి ఆ పథకాన్ని నిలిపేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.

**లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు మానుకో...**

తల్లికి వందనం పథకం అమలుతో జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందని, దీంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. తల్లికి వందనం పథకంలోని రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో మీరు చేసిన అవినీతిని మంత్రి లోకేశ్ పైకి నెట్టడం సరికాదన్నారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తావా.. అని జగన్ కు మంత్రి సవాల్ విసిరారు. అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు, సానుభూతి పునాదుల మీదే జగన్ రాజకీయ జీవితాన్ని నిర్మించుకుంటున్నాడన్నారు.

**మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్ర**

మహిళలంటే జగన్ కు గౌరవం లేదని, తల్లిని, చెల్లెళ్లను, రాష్ట్రంలో ఆడ బిడ్డలను ఏడిపిస్తున్నాడని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతదేహాల దగ్గరికి వెళ్లి నవ్వుతాడని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్రపన్నాడన్నారు. డీఎస్సీని అడ్డుకోడానికి 24 కేసులు వేశారన్నారు. చివరికి సుప్రీం కోర్టులో కూడా కేసు వేస్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని తెలిపారు. ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా జగన్ రెడ్డికి బుద్ధి రాలేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

# చంద్రబాబు, లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

**గుంటూరు:** ఏడాది కూటమి పాలనలో సూపర్ సిక్స్‌ను అమలు చేసేశాం అంటూ నిసిగ్గుగా సీఎం చంద్రబాబు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరులోని క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేని అసమర్ధ పాలన చూస్తున్నామని ఆక్షేపించారు. అయినా ఎల్లో మీడియాలో అద్భుతమని పొగిడించుకోవడం, గొప్ప పాలకుడని డప్పు కొట్టించుకోవడం చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారని గుర్తు చేశారు. చివరకు తల్లికి వందనం పథకంలోనూ ఏకంగా 30 లక్షల మందిని తగ్గించారని అంబటి రాంబాబు గుర్తు చేశారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:

**నిస్సిగ్గుగా ఆత్మస్తుతి:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయింది. ఈ సందర్భంగా చంద్రబాబు పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చారు. జాతీయ మీడియాలో సక్సెస్ స్టోరీలు రాయించారు. హైదరాబాద్ నుంచి ఎల్లో మీడియా ఛానళ్లను పిలిపించుకుని, ప్రత్యేక ఇంటార్వ్యూలు ఇచ్చి భజన చేయించుకున్నారు. ఆ మూడు ఎల్లో మీడియా సంస్థల ప్రతినిధులు చంద్రబాబే సిగ్గుపడే స్థాయిలో ఆయనను ప్రశంసించారు. అద్భుతమైన పొగడ్తలతో డప్పు కొట్టే కార్యక్రమం చేశారు. అంత నిస్సిగ్గుగా చంద్రబాబు ఆత్మస్తుతి కొనసాగింది.

**తల్లికి వందనంలోనూ వంచన:**

సూపర్‌సిక్స్‌లో తల్లికి వందనం పథకాన్ని తొలి ఏడాది ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది ఇస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, తాను అధికారంలోకి వస్తే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మా ప్రభుత్వంలో 84 లక్షల మంది పిల్లలకు అమ్మ ఒడి ఇచ్చాం. కానీ, ఈరోజు చంద్రబాబు కేవలం 58 లక్షల మందికే ఇస్తున్నారు. అంటే 30 లక్షల మంది పిల్లలకు ఎగ్గొట్టేశారు. వైఎస్ జగన్ రూ.15 వేలు ఇస్తూ, టాయిలెట్లు, స్కూల్స్ నిర్వహణ కోసం రూ.2 వేలు మినహాయించారు. దాన్ని ఆనాడు నారా లోకేష్ పెద్ద ఎత్తున విమర్శిస్తూ రెండు వేలు లాగేశారు. రూ.13 వేలు మాత్రమే ఇచ్చారని చెప్పరాని భాషలో తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. కానీ, ఇప్పుడు కూడా అవే రూ.13 వేలు ఇచ్చారు. స్కూళ్ల కోసం, విద్యా రంగం కోసం మిగిలిన మొత్తం వ్యయం చేస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. అంటే మేం చేస్తే తప్పు, మీరు చేస్తే మాత్రం అది ఒప్పు అవుతుందా? ఇలా ఊరసవెల్లిలా మాట్లాడటానికి నారా లోకేష్‌కు సిగ్గుందా?. తల్లికి వందనంపై ఒకవైపు తండ్రి సీఎం చంద్రబాబు మొత్తం బడ్జెట్ రూ.10,091 కోట్లు అంటుంటే, మరోవైపు ఆయన కొడుకు మంత్రి నారా లోకేష్ మాత్రం రూ.8,745 కోట్లు అని చెబుతున్నారు. మరి ఇలా ఇద్దరు వేర్వేరుగా ఎందుకు తప్పుడు లెక్కలు చెబుతున్నారో అర్థం కావడం లేదు.

**సూపర్ సిక్స్‌కు రూ.81 వేల కోట్లు కావాలి:**

సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలను ఇచ్చి, వాటిని నెరవేరుస్తామని మాట ఇచ్చి, ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారు. తరువాత అన్ని హామీలను గాలికి వదిలేశారు. వాటికి కావాల్సిన నిధులను కూడా కేటాయించలేకపోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేయాలంటే రూ.81 వేల కోట్లు అవసరం. వాటి అమలు లేదు. మరోవైపు ఈ ఒక్క ఏడాదిలోనే ఏకంగా రూ.1,58,604 కోట్లు వివిధ సంస్థల నుంచి రికార్డు బ్రేక్ చేస్తూ అప్పులు తెచ్చారు.

ఈ సొమ్ము ఏం చేశారో తెలియదు. కూటమి పాలన ఇంత దౌర్భాగ్యంగా ఉంటే, తమ పాలన అద్భుతం అని ఎల్లో మీడియాలో చెప్పుకోవడానికి సిగ్గు పడాలి. తల్లికి వందనంలో దగా, మోసం. విద్యాశాఖ మంత్రి లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమలు చేసిన అమ్మ ఒడి లెక్కలు తనకు అర్థం కావడం లేదంటూ అమాయకంగా మాట్లాడుతున్నాడు. ఆ మాత్రం అర్థం కాని మొద్దు అబ్బాయినని లోకేష్ అంగీకరిస్తున్నారా?.

**నాడు పథకాలకు రూ.4.58 లక్షల కోట్లు:**

వైఎస్సార్‌సీపీ కేవలం నాలుగు పేజీల మేనిఫెస్టోను విడుదల చేసి, వాటిలో ఏడాదిలోనే 90 శాతం అమలు చేసింది. తొలి ఏడాదిలోనే 3.58 కోట్ల మంది లబ్ధిదారులకు మేలు చేసింది. రూ.40,627 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశాం. అయిదేళ్ళలో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద రూ.2,73,756.17 కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశాం. నాన్ డీబీటీ కింద రూ.1,84,604.32 కోట్లు ప్రయోజనం చేకూర్చాం. అలా మొత్తం రూ.4,58,360.43 కోట్లతో అయిదేళ్ళలో ప్రజలకు వివిధ పథకాల కింద ప్రయోజనం కలిగించాం.

**మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏదీ?:**

ఆడబిడ్డ నిధి ప్రకారం 18 ఏళ్లు నిండిన మహిళలు రాష్ట్రంలో 2.07 కోట్ల మంది ఉన్నారు. ఇందులో 18 నుంచి 59 ఏళ్ళ వారు 1.80 కోట్ల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.1500 చొప్పున ఇవ్వాల్సి వస్తే ఏడాదికి రూ.32,400 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా ఈ పథకం ఎగ్గొట్టారు. ఈ ఏడాది ఇస్తారో లేదో తెలియదు. దీపం పథకం కింద 1,59,20,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో కుటుంబానికి మూడు సిలెండర్లు ఇవ్వాలంటే ఒక్కో సిలెండర్ రూ.850 చొప్పున మొత్తం ఏడాదికి రూ.4,083.48 ఖర్చు చేయాల్సి ఉంది. కానీ చంద్రబాబు కేవలం ఒక్క సిలెండర్ మాత్రమే ఉచితంగా ఇచ్చి, దానికి చేసిన వ్యయం రూ.865 కోట్లు మాత్రమే. దీపం పథకాన్ని అమలు చేసేశామని చెప్పుకున్నారు. ఈ పథకంలో మొత్తం రూ.3218.48 కోట్లు ఎగ్గొట్టారు. ఉచిత బస్సు అన్నారు. ఈ పథకం అమలు చేస్తే ఏడాదికి రూ.3500 కోట్లు అవసరం. గత ఏడాది పూర్తిగా దీనిని ఎగ్గొట్టేశారు.

**హామీల అమలుకు కేటాయింపులు ఏవీ?:**

యాభై ఏళ్ళకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ అన్నారు. రాష్ట్రంలో ఈ కేటగిరిలో మొత్తం 20 లక్షల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.4000 చొప్పున పెన్షన్ ఇవ్వాలంటే ఏడాదికి రూ.9600 కోట్లు ఇవ్వాలి. గత ఏడాది ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? రాష్ట్రంలో ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000 భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. అలా ఇవ్వాల్సి వస్తే రూ.7200 కోట్లు కేటాయించాల్సి ఉంది. కానీ, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అలాగే రైతుభరోసా కింద కేంద్రంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 53,58,266 మంది రైతులు ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.1,716 కోట్లు ఇవ్వాల్సి ఉంటే, దానికీ పంగనామాలు పెట్టేశారు.

సాక్షి కార్యాలయాలపై దాడులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి:

కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ జర్నలిస్ట్‌ను కక్ష సాధింపుతో అరెస్ట్ చేసిన ఘటనపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. అయినా గుంటూరులో తెలుగుదేశం పార్టీ మహిళలు వైయస్ భారతమ్మ క్షమాపణలు చెప్పాలని ధర్నా చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యకర్తలు పలుచోట్ల సాక్షి మీడియాపై విషం చిమ్మారు. కార్యాలయాలపై దాడులు చేశారు. తక్షణం వీటికి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి. సభ్యత, సంస్కారంతో వ్యవహరించాలని చంద్రబాబు, లోకేష్‌ను హెచ్చరిస్తున్నాం. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారు. వైఎస్సార్‌సీపీని భూ స్థాపితం చేయాలని చంద్రబాబు కలలు కంటున్నారు. తెలుగుదేశం తప్ప ఈ రాష్ట్రంలో మరే రాజకీయ పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటున్నారు. కానీ, అది ఏ మాత్రం సాధ్యం కాదు. నిజానికి రాబోయే రోజుల్లో చంద్రబాబు మళ్లీ రాష్ట్రం వదిలి పారిపోయే పరిస్థితి వస్తుందని అంతా అంటున్నారని అంబటి రాంబాబు చెప్పారు.

# అవినీతిని సహించేది లేదు...

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించంద మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

అన్న క్యాంటీన్లు : పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు. ఆస్పత్రి సేవలు : క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

మున్సిపల్ సేవలు : రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

ఆలయాలు : సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

ఏపీఎస్ఆర్టీసీ : శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

దీపం-2 :ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

రేషన్ : నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

## జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు పారిపోయారు




-మొదటిపేజీ తరువాయి

చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

**సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశాం...**

'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల మందికే ఎందుకు అమ్మవడి ఇచ్చారు' అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు

## సీఎం చంద్రబాబుతో సినీ పెద్దల భేటీ వాయిదా..!

ఏపీలో థియేటర్‌ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని సినిమాటోగ్రఫీశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు రంగంలోకి దిగి పలు థియేటర్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను సినీ ప్రముఖులు కలవనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లయినా ఏపీలో అంతంత మాత్రంగానే సినీ ఇండస్ట్రీ ప్రభావం ఉంటుంది. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏమి కోరతారనే అంశంపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. చంద్రబాబు సూచన మేరకు సినీ ప్రముఖులకు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. ఈ భేటీకి మొత్తం 35 నుంచి 40 మంది సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో టాలీవుడ్ పెద్దల సమావేశం వాయిదా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు జరప తలపెట్టిన సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం, ఈ భేటీ జూన్ 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరగాల్సి ఉంది. అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, పలువురు సినీ ప్రముఖులు ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో షూటింగ్‌లతో బిజీగా ఉన్నారు. దీనికి తోడు, ఈ సమావేశానికి హాజరుకావాల్సిన మరికొంతమంది ముఖ్యమైన పెద్దలు కూడా అందుబాటులో లేకపోవడంతో, ప్రస్తుతానికి ఈ భేటీని వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. తదుపరి సమావేశ తేదీని త్వరలో ప్రకటించే అవకాశం ఉంది ఈ సమావేశంలో ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను, త్రివిక్రమ్ శ్రీనివాస్, రాజమౌళి, నాగ్ అశ్విన్... నిర్మాతలు అశ్వినీదత్, దిల్ రాజు, అల్లు అరవింద్, డీవీవీ దానయ్య, కేవీ రామారావు... నటులు నందమూరి బాలకృష్ణ, వెంకటేశ్ దగ్గుబాటి, మంచు మనోజ్, సుమన్, ఆర్. నారాయణమూర్తి, నాని తదితరులు పాల్గొంటారని వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సినీ ప్రముఖులకు ఫోన్ చేసి ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ భేటీకి సుమారు 35 నుంచి 40 మంది దర్శకులు, నిర్మాతలు, నటీనటులు హాజరయ్యే అవకాశం ఉంది.

## కొమ్మినేనిపై హోంమంత్రి అనిత వ్యాఖ్యలు హేయం: పొన్నవోలు

**తాడేపల్లి:** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావునుద్దేశించి హోంమంత్రి అనిత వ్యాఖ్యలు హేయం అని వైస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. కొమ్మినేనిపై హోంమంత్రి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుకు నివేదిస్తామని సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. డిబేట్‌లో పార్టిసిపెంట్ మాటలను కొమ్మినేనికి ఎలా ఆపాదిస్తారని సుప్రీంకోర్టు ఈ ప్రభుత్వాన్ని కడిగేసింది. కొమ్మినేని విషయంలో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగింది కాబట్టే సుప్రీంకోర్టు గట్టి ఆదేశాలు ఇచ్చింది" అని పొన్నవోలు పేర్కొన్నారు. తన విచక్షణాధికారాన్ని వినియోగించి ఆర్టికల్ 32 కింద సుప్రీంకోర్టు కొమ్మినేని విడుదలకు ఆదేశాలు ఇచ్చింది. అయినా సరే కొమ్మినేనిపై ఉద్దేశ పూర్వకంగా విషం కక్కుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఈ ప్రభుత్వం కుట్రను బద్దలు చేశాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను తట్టుకోలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తాము చేసిన ఆరోపణలనే ఈ రాష్ట్రం, దేశమే కాదు, కోర్టులు కూడా నమ్మాలన్న భావనలో ఉన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను శిరసావహించాలన్న విజ్ఞత హోంమంత్రి చూపడంలేదు. ఒక హోంమంత్రికి సుప్రీంకోర్టు ఆదేశాల విలువ తెలియకపోవడం దురదృష్టకరం.

## సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

-మొదటిపేజీ తరువాయి

కోరలేదు. అందుకే మిమ్మల్ని ఫేకు జగన్ అనేది. లీగల్ యాక్షన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. సమయం లేదు మిత్రమా! శరణమా... న్యాయ సమరమా? తేల్చుకోండి" అంటూ జగన్ కు లోకేశ్ అల్టిమేటమ్ జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు, మిగతా రూ.2 వేలు పాఠశాలలు/కాలేజీల అభివృద్ధి నిధుల నిమిత్తం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే, ఈ రూ.2 వేలు మంత్రి నారా లోకేశ్ జేబులోకి పోతున్నాయంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేశ్ సవాల్ విసిరారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 15 జూన్ 2025


www.viswamvoice.com

# జిల్లాలో 2100 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

**దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జూన్ 25**
**మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే చెల్లిస్తుంది : కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పొలములలో పండ్ల తోటల పెంపకం చేపట్టే ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు చేయూత నివ్వడం కోసం %జూశీ% ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2100 ఎకరములు లక్ష్యంగా నిర్ణయిచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టుటకు జిల్లాలోని అర్హులైన సన్న / చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు, తగిన సూచనలు సలహాలు కోసం మీ మండల పరిధిలోని హార్టికల్చర్ అధికారి సంప్రదించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరం 2024-2025 లో 500 ఎకరములు లక్ష్యంగా నిర్ణయయించగా , లక్ష్యాలను మించి తూర్పు గోదావరి జిల్లాలో 643 ఎకరములలో పండ్ల తోటల పెంపక చేపట్టడమైనదన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో..పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సాహం అందించడం కొరకు మామిడి, జీడిమామిడి, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, బత్తాయి, కొబ్బరి, సపోటా, సీతాఫలం, కోకో వంటి తదితర 26 రకాల పండ్ల తోటల పెంపకం నకు అనుమతించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరముల నిర్వహణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఉచితంగా చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులకు కల్పించే లబ్ది కింద వివిధ రూపములలో లబ్దిదారునకు పండ్ల రకములను బట్టి ఒక ఎకరానికి 3 సంవత్సరాలకు రూ.68,103/- నుండి రూ .2,51,226/- వరకు లబ్ది చేకూరే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. జూన్ 25 వ తేది లోపు రైతులు తమ దరఖాస్తులను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్/ గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయము నందు అందజేయలన్నారు. అర్హులైన లబ్దిదారులు అందరు దరఖాస్తు చేసుకొని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును ద్వారా చేపట్టుతున్న పండ్ల తోటల పెంపకం పని ని రైతులు సద్వినియోగం చేసుకోనవలసినదిగా డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు తెలియ చేశారు.

## అంతర్జాతీయ పిత్ఱ దినోత్సవ శుభాకాంక్షలు. (జూన్ 15)



జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా
ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమై
నిలిచి ప్రేమను పంచుతు...
బత్రుకర్థం చెప్పిన భగవంతుడు నాన్న
..!
గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా
చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై
తట్టి గెలుస్తావులే అని దగ్గరకి
తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..!
ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం
నాన్న..!
తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..!
తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..!
సరైన మార్గంలో పయనింప చేస్తూ
గమ్యా న్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..!
నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను మధురమైన
స్మృతులుగా మలచుకున్న....
మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది
నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని.
అంతర్జాతీయ పిత్ఱ దినోత్సవ శుభాకాంక్షలతో..

**రచన, మంజుల పత్తిపాటి,**
**యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం,**

## సామూహిక యోగా సాధన ట్రయల్ రన్ కి పెద్ద ఎత్తున స్పందన

**నగరంలో పలు ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమంలో పాలొన్న 45 వేల మంది**
**జిల్లా వ్యాప్తంగా 4889 ప్రాంతాల్లో యోగా సాధన కోసం రిజిస్ట్రేషన్**
**జిల్లావ్యాప్తంగా 7 లక్షల 66 వేల మంది పేర్లు నమోదు.. కలెక్టర్ పి. ప్రశాంతి, జేసి చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర మాస్ యోగా సాధన, జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని తూర్పు గోదావరి జిల్లాలో ట్రయిల్ రన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 మున్సిపల్, 300 గ్రామ పంచాయతీలు, ముఖ్య కూడళ్లలో, స్కూల్స్, కాలేజీలు యూనివర్శిటీ, 1645 ప్రాంతాల్లో 1,06,847 మందితో యోగా సాధన కార్యక్రమం ... జిల్లా వ్యాప్తంగా యోగా సాధన కోసం 4,889 ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు జిల్లా వ్యాప్తంగా 15 ప్రముఖ ప్రాంతాల్లో యోగాంధ్ర సాధన కోసం విశేష స్పందన లభించిందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.

ఆర్ట్స్ కళాశాల దగ్గర జి ఎన్ టి రోడ్డు ,
పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో
సరస్వతి ఘాట్ - ఉద్యానవన శాఖ. సెరి సంస్కృతి - వ్యవసాయ సాంస్కృతిక శాఖ ....
కొత్త పుష్కర్ ఘాట్ (లోపల) - మత్స్య శాఖ
సుబ్రహ్మణ్య మైదానం - పోలీసు శాఖ, సైనిక్ సంక్షేమ శాఖ
ఎ.కె.సి. కాలేజ్ రోడ్ - వైద్య - ఆరోగ్య శాఖ జి జి హెచ్ - ఐ ఎం ఎ




లాలాచెరువు బి.టి. రోడ్డు సమీపంలో సూర్య నమస్కారం విగ్రహాలు - ఆయుష్ శాఖ
క్వారీ మార్కెట్, శివాలయం ఎదురుగా - జిల్లా క్రీడా అభివృద్ధి మరియు ఎస్ ఎ ఎ పి
ఎస్పీ కార్యాలయంలో - పోలీసు అధికారులు, , పోలీసులు, హోమ్ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం

- బ్రోచర్ ఆవిష్కరణలో మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సూపర్ సిక్స్ హామీలు అయిపోయాయి ఇక ఎవరైనా అడిగితె మీ నాలుకలు కట్ చేస్తామని ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు మాట్లాడ్డం దారుణమని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ వాపోయారు. హామీలు నెరవేర్చకుండా చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక బాలాజీపేటలోని వైసిపి జిల్లా కార్యాలయంలో జగన్ అంటే ఓ నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పేరిట బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఉచిత ఇసుక అని చెప్పి ఇంతకు అమ్ముతున్నారో అందరికీ తెలిసిందేనన్నారు. మద్యం ఏరులై పారుతోందని, 60వేల బెల్ట్ షాపులు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. 89లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఎంతమందికి ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 50 ఏళ్లు దాటిన బిసి మహిళలకు పెన్షన్ ఇస్తానన్నారు కదా ఎక్కడ ఇచ్చారని భరత్ నిలదీశారు. దాదాపు 60లక్షలమంది బిసి ఎస్సీ మహిళలు ఉన్నారని అయన అన్నారు. అలాగే 18ఏళ్ళు దాటిన మహిళలకు 18,500 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారన్నారు. రైతులభరోసా 20వేలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారని భరత్ నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలేక రైతులంతా కుదేలైపోయారన్నారు. ధాన్యం రైతులు గానీ, పొగాకు రైతులు గానీ, ప్రత్తి రైతులు గానీ, పసుపు రైతులు గానీ, మిర్చి రైతులు గానీ, చివరకు ఆక్వా రైతులు గానీ ఎవరు బాగున్నారని భరత్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ రంగం బాగోలేదని, రాష్ట్రం అతలాకుతలం అయిందని భరత్ విమర్శించారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి కరకట్ట కట్టకపోయి ఉంటె వరదలకు విజయవాడ, రాజధాని పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవాలన్నారు. జగన్ హయాంలో నాడు నేడు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో చేసారని భరత్ అన్నారు. అందుకే జగన్ నమ్మకానికి ప్రతీక అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** రంగంపేట మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామానికి చెందిన ముత్యం అమ్మాజీ ఇటీవల మరణించారు.కుటుంబాన్ని,జి.దొంతమూరు గ్రామానికి చెందిన కేసనకుర్తి సుబ్బమ్మ ఇటీవల మరణించిన వారి కుటుంబాలన పరామర్శించారు.వారితో పాటు చక్కపల్లి నాని (గ్రామ కన్వీనర్), దుప్పలపూడి చిట్టి బాబు, ముత్యం వీరబాబు, దుప్పలపూడి ప్రసాద్, గిరిజాల భాస్కరరావు, పంతం తారక రామ్, జగన్, వేల్పూరి నరి,సోడాసాని శ్రీను, కోమలి రాజు, చక్కపల్లి రాంబాబు, సోడసాని సుబ్బారావు, వేల్పూరి చంద్రన్న, వేల్పూరి బూరయ్య, వేల్పూరి వెంకన్న,వేల్పూరి బుల్లియ్య తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కానూరు రాఘవ మనవరాలు భర్త వానపల్లి వెంకటేష్ ఇటీవల మరణించారు. ద్వారంపూడి వెంకటరెడ్డి (సోడా కాయలు) తల్లి కుసుమ ఇటీవల మరణించారు.నొడగల గోవిందు ఇటీవల మరణించారు. కనికెళ్ళ మోజిష్ (పాస్టర్ ) ఇటీవల మరణించారు.మేడపాటి భానుమతి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్పు మాటలను తెలిపారు.ఈ పరామర్శల్లో మాజీ ఎమ్మెల్యే వెంట వారితో పాటు కొవ్వూరి వెంకట రామారెడ్డి (గ్రామ శాఖ అధ్యక్షులు),గుబ్బల అలేఖ్య లాజర్ బాబు(శాప్ మాజీ డైరెక్టర్), కోనాల రామకృష్ణారెడ్డి(మూడవ వార్డు సభ్యులు), డోకుబుర్ర సత్యానందం, ద్వారంపూడి దుర్గారెడ్డి తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో యోగాంధ్ర

- యోగా సాధన ట్రయిల్ రన్ కు విశేష స్పందన
- యోగా వృక్షాసన భంగిమ లో మానవ హారం
- ఆదివారం ఉదయం బ్రిడ్జి లంకలో జిల్లా స్థాయి యోగాంధ్ర
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు





**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** సుందర గోదావరి తీరాన, ప్రభాత కిరణాల వెలుగులో, పక్షుల కిలకిల రావాలు, మనోహర ప్రకృతి దృశ్యాల మధ్య, ఆధ్యాత్మిక శోభ తో విరాజిల్లే కొవ్వూరు గోష్పాద క్షేత్రం విఐపి ఘాట్ లో "యోగాంధ్ర" రాష్ట్రస్థాయి కార్యక్రమం శనివారం విజయవంతంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆధ్వర్యంలో జరిగింది. ఆర్డీవో రాణి సుస్మిత కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. అత్యంత ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, వేద పాఠశాల విద్యార్థులు, వయో వృద్ధులు, మహిళలు, యువత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తో "ఆర్ట్ ఆఫ్ లివింగ్" సంస్థకు చెందిన యోగ గురువు సరోజ యోగాసనాలు వేయించారు. అనంతరం బ్రహ్మకుమారి సోదరి రాజయోగ ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ... ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు నిర్వహించే కార్యక్రమానికి సన్నద్ధంగా ఈరోజు యోగా సాధన ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గోష్పాద క్షేత్రం అటు ఆధ్యాత్మికంగానూ, ఇటు పర్యాటకం గానూ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని చెప్పారు. 21వ తేదీన అనేక వేదికల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అన్ని వేదికల్లోనూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లాలో ఏడు లక్షల , 64 వేల మంది (99 శాతం ) యోగాంధ్ర కార్యక్రమంలో నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యోగా చేస్తున్నవారు యోగాంధ్ర కార్యక్రమం తర్వాత కూడా యోగ సాధన కొనసాగించాలని, యోగాను తమ జీవనంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. జూన్ 15 ఆదివారం గోదావరి నది మధ్య బ్రిడ్జి లంకలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు యోగంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. మనం తీసుకునే ఆహార విషయంలో క్రమ పద్ధతి లేకపోవడం, కంప్యూటర్ల పై అధిక సమయం గడపడం, ఒత్తిడి... తదితర కారణాలవల్ల చిన్న వయసులోనే ఎక్కువమంది మధుమేహం, మోకాళ్ళ నొప్పులు, గ్యాస్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి సమస్యలకి యోగా సాధన మంచి పరిష్కారం చూపుతుందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడు పదుల వయసులో ఉన్నా ఇంత ఆరోగ్యంగా ఉండడానికి , పరిమితి తో కూడిన ఆహారం తీసుకోవడం, నిత్య యోగా సాధనే కారణమన్నారు. మంచి ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలని సూచించారు. జూన్ 21 తేదీన మరింత మంది యోగా సాధన కార్యక్రమం లో పాల్గొనాలని, ఈరోజు వొచ్చిన వారు వారి కుటుంబ సభ్యులతో కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్, నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాధాన్యం ఉన్నందువల్లనే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ప్రభుత్వం గోష్పాద క్షేత్రాన్ని ఎంపిక చేసిందని చెప్పారు. వాడ,వాడలా యోగ సాధన చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన 21వ తేదీ కూడా ఇదే ఉత్సాహంతో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ.. యోగ ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తాయని చెప్పారు. వృక్షాసనం ఆకృతిలో కూర్చున్న యోగ సాధకులను అభినందించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన విద్యార్థులు, అధికారులు, అన్ని శాఖల సిబ్బందికి ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు చైర్ పర్సన్ బావన రత్నకుమారి, డిఎల్డిఓ స్లీవా రెడ్డి, కమిషనర్ టీ నాగేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు, వేద పండితులు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, మీడియా, తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువతికి న్యాయం చెయ్యాలి

- ఆక్సిజన్ ఇవ్వకుండా పురిట్లోనే బిడ్డను చంపేశారు.
- బాలికను నమ్మించి మోసగించిన వ్యక్తితో పెళ్లి చేయాలి
- 40 రోజులుగా న్యాయం కోసం బాలిక పోరాటం
- ప్రెస్‌మీట్‌లో మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే బెయిల్‌పై విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశం సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు వంటిదని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ స్పష్టం చేశారు. టీవీ డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలను సాకుగా చూపించి సాక్షి కార్యాలయాల మీద దాడులకు టీడీపీ వ్యూహాత్మకంగా పార్టీ నాయకులను ప్రేరేపించింది. పార్టీ మహిళలను అడ్డం పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాక్షి కార్యాలయాల మీద దాడులకు తెగబడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తుంటే తట్టుకోలేక సాక్షి గొంతు నొక్కాలని పార్టీ ఎమ్మెల్యేలను, వారి కుటుంబ సభ్యులను దాడులకు ఉసిగొల్పింది. అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే, రాజానగరం జనసేన ఎమ్మెల్యేలు స్వయంగా సాక్షి కార్యాలయాల మీద దాడుల్లో పాల్గొన్నారు. విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ భార్య, ఆయన కుమారుడు దాడుల్లో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు ఏలూరులో సాక్షి ఆఫీసుకి నిప్పంటించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల ముసుగులో రౌడీ మూకను రంగంలోకి దించి సాక్షి కార్యాలయాల పేరును పీకేయడం, గేట్లను బద్దలు కొట్టడంలాంటి విధ్వంసక చర్యలకు దిగారు. ఇదేనా ప్రజాస్వామ్యాన్ని కాపాడటం? ఏలూరులో సాక్షి కార్యాలయానికి నిప్పు పెట్టిన ఘటనలో పోలీసులు కూడా అక్కడే ఉండి చోద్యం చూస్తుండిపోయారు.

**వారిపై చర్యలు ఎందుకు లేవు?:**

సాక్షి టీవీ డిబేట్‌లో రాజధాని మహిళలపై నిందలు మోపారంటూ, అసత్య ఆరోపణలు చేసి, దానిపై నానా రాద్ధాంతం చేసి అనలిస్ట్‌తో




కృష్ణంరాజుతో పాటు, డిబేట్ ప్రజెంటర్ అయిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేశారు. మరి అదే ఎల్లో మీడియా ఛానల్‌లో జగన్‌గారిపైన, ఆయన కుటుంబ సభ్యులపైన హేయంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ రేఖకాచౌదరిపైన, ఆ ప్రజెంటర్‌పై ఎందుకు చర్య తీసుకోలేదు? ఆ ఇద్దరినీ ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదు? అలాగే ఆ ఛానల్‌పై కూడా చర్య తీసుకోవాలి కదా? మరి ఇప్పటి వరకు ఆ పని ఎందుకు చేయడం లేదు?.

**తల్లికి వందనం పేరుతో మోసం:**

సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేశామరి, ఎవరైనా అడిగితే వారి నాలిక మందం ఎక్కినట్లు అని సీఎం చంద్రబాబు అనడం సిగ్గుచేటు. పథకంలో దాదాపు 30 లక్షల మంది పిల్లలకు కోత పెట్టారు. తల్లికి వందనం కింద రూ.13,100 కోట్లు కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.8,740 కోట్లు మాత్రమే ఇచ్చారు. గత ఏడాది పథకాన్ని అమలు చేయకుండా తల్లీ, బిడ్డలను మోసగించారు. మరోవైపు నాడు సీఎం శ్రీ వైయస్ జగన్, స్కూళ్ల నిర్వహణ కోసం అమ్మ ఒడి నుంచి రూ.2 వేలు తీసుకుంటే, దారుణ విమర్శలు చేసిన మంత్రి నారా లోకేష్, ఇప్పుడు తాను అదే పని చేశారు. అందుకే రూ.15 వేలకు బదులు రూ.13 వేల చొప్పున మాత్రమే ఇచ్చారు. మరి దీనికి మంత్రి లోకేష్ ఏం సమాధానం చెబుతారు? అప్పటి తన విమర్శలకు ఏం సమాధానం చెబుతారు?. ఇంకా సూపర్‌సిక్స్‌లో భాగమైన నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి, ఆడబిడ్డ నిధి పథకాల అమలు ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదు. కానీ, సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేశామని నిస్సిగ్గుగా చెబుతోంది.

**ఎమ్మెల్యే అనుచరుడి ఘాతుకం:**

ఎమ్మెల్యే అనుచరుడు సత్యదేవ్ అనే వ్యక్తి, ఎస్సీ మైనర్ బాలికను మాయ మాటలతో లోబర్చుకుని గర్భవతిని చేశాడు. 2024 డిసెంబర్‌లో ధవళేశ్వరంలోని ఒక ఆస్పత్రిలో ఆ బాలికకు 8వ నెలలో సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. ఆపరేషన్ తర్వాత బిడ్డ ఆరోగ్యంగా బతికే ఉంది. ఆక్సిజన్ ఇవ్వకుండా చంపేశారు. బతికున్న శిశువును చంపే హక్కు ఎవరిచ్చారు? చట్ట పరంగా ఇది పెద్ద నేరం. తనకు న్యాయం చేయాలని బొమ్మూరు పోలీస్ స్టేషన్ చుట్టూ 40 రోజులుగా ఆ బాలిక, బాలిక కుటుంబం తిరుగుతున్నా కేసు నమోదు చేయలేదు. అక్కడ న్యాయం జరగడం లేదని స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు నిందితుడిని పిలిపించి పెళ్లి చేసుకోవాలని అతడికి వారం టైమిచ్చారు. కానీ ఏ స్పందనా లేకపోవడంతో న్యాయం చేయమని కోరుతూ ఆ కుటుంబం నా వద్దకు వచ్చింది. సామాన్యులకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని చెప్పడానికి తాజా ఘటనే నిదర్శనం.

ఒక మైనర్ బాలికకు ఇంత అన్యాయం జరిగితే, ఆ పని చేసింది తన అనుచరుడు కావడంతో, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఏమీ ఎరుగనట్టు వదిలేశాడు. ఇదే సత్యదేవ్ విషయంలో ఇలాంటి ఘటనే ఇంతకముందు కూడా ఒకటి జరిగిందని ఆయన అనుచరులే చెబుతున్నారు. మరోవైపు ఇటీవలే ఒక నర్సింగ్ విద్యార్థిని కూడా ఇక్కడ టీడీపీ నాయకుడి మోసానికి బలై చనిపోయింది. రాజమహేంద్రవరంలో ఇన్ని దారుణాలు జరుగుతున్నా, ఒక మహిళ హోం మంత్రిగా ఉన్నా పట్టించుకోకపోవడం దారుణమని మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపించారు.


## విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ భరత్ సంతాపం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక వి ఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విమాన ప్రమాద మృతులకు సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ ఈ దుర్ఘటన అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. ఉభయ రాష్ట్రాల బిసి జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి ఘాట్లో ఆదిత్య విద్యార్థులచే యోగాంధ్ర

**– ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల లో రక్తదాతల దినోత్సవం.!**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జ్ఞానసరస్వతీ మందిరం సమీపాన సరస్వతీఘాట్లో ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు యోగా ట్రైనర్ లలిత, డిమానిస్ట్రేటర్ దివ్యల ఆధ్వర్యంలో శనివారం ఉదయం యోగాంధ్ర 2025ను పురస్కరించుకుని యోగ సాధన చేయడం జరిగింది. అనేక ఆసనాలతోనూ,ఓంకారంతోను శ్వాస మీద దృష్టి పెట్టించడంలోనూ శిక్షణ నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ టీ షర్ట్స్ ఇవ్వడం విశేషం. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ప్రేరణతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి, పోలుకొండ సాయి, కె. మహేశ్వరి,ఎఫ్. ఎస్. ఎస్. సుధాకర్ పట్నాయక్, పి.వి..ఎస్ కృష్ణారావు ఎన్.ఎస్.ఎస్. నాయకుడు వినయ్, సుమల తో పాటు, శ్రావణి, యశస్వి, పల్లవి, దివ్య పాల్గొన్నారు. తదుపరి ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ మెంబర్ డాక్టర్స్ జి.ఎన్. వి. ఎ. బి..ఎస్.మహాలక్ష్మి రెడ్ క్రాస్ వాలంటీర్ల విధివిధానాలు, మనకున్న సేవా ధర్మము, రక్తదానంతో ప్రాణాలు పోయడం ఎంత మంచి సేవో మనిషికి ఎంత తృప్తిని ఇస్తుందో, సవివరంగా చెప్పారు. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్. పి గంగిరెడ్డి మాట్లాడుతూ ఆదిత్య విద్యాసంస్థల్లో ఏ క్షణమైన రక్తదానం చేయడానికి వాలంటీర్లు సిద్ధంగా ఉంటారనీ, డా.మహాలక్ష్మి మేడం ఎన్.ఎస్ ఎస్. క్యాంపుల్లోనూ, రక్తదాన కార్యక్రమాల్లోనూ వాలంటీర్లకు స్ఫూర్తినిస్తారని ఆయన తెలిపారు. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ కి సంబంధించిన విషయాల్ని, సమాజం పట్ల మనకున్న బాధ్యత తెలియజేయడమే గాక తాను స్వయంగా రక్త దానం చేయడానికి సిద్ధమని చెప్పారు. ఈ సందర్భముగా ధన్వంతరీ బ్లడ్ బ్యాంక్ డా.కె.శ్రీనువాస మూర్తి డా. జి.వి.ఎస్.నాగేశ్వరారావు 67సార్లు రక్త దానం చేసినందుంకు జ్ఞాపిక, బహుమతి ఇవ్వడం విశేషం,ఒకే రోజున రెండు కార్యక్రమాలు చేసినందుకు ప్రిన్సిపాల్ స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్.కె. ఎన్.రెహమాన్ ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందించారు.

# నల్లమిల్లి చెరువులో "నల్లమిల్లి" మట్టి దందా

- ప్రభుత్వం అవినీతికి అక్రమాలకు ఎంత పెద్దపీట,
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తరలింపు..
- అధికారులు ప్రజా ప్రతినిధులు చోద్యం చూడటం సరికాదు
- ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం
- అవినీతి సొమ్ముకి అధికారులు కక్కుర్తి
- ఏకపక్షంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం తప్పదు..





**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనపర్తికి రండి కూటమి బిజెపి ఎమ్మెల్యే అవినీతి మట్టిబాగోతం చూపెడతా...ఎంపీ పురందేశ్వరి మీ జవాబుదారీతనం ఎక్కడా.. నల్లమిల్లి చెరువులో "నల్లమిల్లి" మట్టి దందా.. ఉన్నతాధికారులు కూడా స్పందించలేదు అవినీతిలో వారి వాటా ఎంతో... ప్రభుత్వ సంపద దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యత తీసుకోవాలి అని మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చెరువునందే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశం మరియు పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. నల్లమిల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనపర్తి వస్తే నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మట్టి దందా ,అవినీతి మట్టి బాగోతం చూపడతానని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగంపేట మండలం నల్లమిల్లి లో మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చెరువు నందే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు మీరు అనపర్తిలో సభ పెట్టినప్పుడు మీ చెవిలో ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే అప్పటి టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ సొల్లు రామకృష్ణారెడ్డి ఏదో చెబితే మీరు పబ్లిక్ మీటింగ్ పై నన్ను "గ్రావెల్ సూర్యనారాయణ" అని వ్యంగంగా సంబోధించారని మీరు ఈరోజు అనపర్తి వస్తే ఎవరు గ్రావెల్ ని మట్టిని అడ్డ గాడిదలా మెక్కేస్తున్నారో చూపిస్తానని, ఏ మట్టి కుంభకోణంపై అధికారులకు ఫిర్యాదు చేసి ఆరు రోజులు అవుతుంటే ఇంతవరకు ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం ఈ ప్రభుత్వం అవినీతికి అక్రమాలకు ఎంత పెద్ద పీట వేస్తుంది అనేది స్పష్టంగా అర్థం అవుతుందని అధికారులు కూడా జరుగుతున్న అక్రమాలపై స్పందించడం లేదు అని నేటికీ కూడా ఈ అక్రమ మట్టి దందా యదేచ్చగా కొనసాగుతుందని అంటే ఈ అక్రమ సంపాదనలో అధికారుల వాటా ఎంతో చెప్పాలని, బహుశా ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఇప్పుడు ఎమ్మెల్యేలు 164 మంది ఉన్నందున బహుశా మరి అనపర్తి తెలుగు బిజెపి ఎమ్మెల్యే ఎవరు తెలియకపోవచ్చు అని, అనపర్తి ఎమ్మెల్యే అంటే ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇస్తే గెలవరు అని మీ ప్రోత్సాహంతోనే బిజెపి పార్టీలోకి మార్పించి బిజెపి ఎమ్మెల్యే అయిన రామకృష్ణారెడ్డి అని బాబుకి గుర్తు చేస్తున్నానని, మరి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు పురందరేశ్వరి కూడా ఇప్పటివరకు ఈ విషయంపై స్పందించలేదని అంటే ఆమె కూడా తమ బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి చెరువులో చేస్తున్న మట్టి దందాను ప్రోత్సహిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి గ్రామాల పరిధి కాకుండా మండల పరిధిలే దాటి తరలిపోతూ ఉంటే అధికారులు ప్రజా ప్రతినిధులు చోద్యం చూడటం సరికాదని, పాత్రికేయులు కూడా ప్రజాధనం దుర్వినియోగం అవుతున్న సమయంలో జరుగుతున్న భోగాతాలను వెలికితీయడానికి తమ వంతు కృషి చేయాలని, ఈ జరుగుతున్న మట్టి దందాపై అధికారులు మీనవేషాలు లెక్కిస్తున్నారని ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తామని, అధికార పార్టీ నాయకులు వత్తిడికి, వాళ్లు ఆశ చూపిస్తున్న అవినీతి సొమ్ముకి కక్కుర్తి పడి అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు అని వారుగుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డితో పాటు పలువురు వైయస్ఆర్‌సీపీ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్ పరీక్షా విధానం తక్షణం మార్చాలి

**జూలై 1న చలో రాజానగరం నిర్వహిస్తాం..**

**జేఏసీ నాయకులు వాసంశెట్టి గంగాధర్, బాక్స్ ప్రసాద్ వెల్లడి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రవాణా వాహనాల విషయంలో కఠినంగా నిబంధనలు మార్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని కార్మిక సంఘాల నాయకుల జేఏసీ ఆరోపించింది. ప్రస్తుతం ప్రైవేటు ఎటిఎస్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ (బ్రేక్) పరీక్షల వల్ల వాహనాల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చివరికి వారి వాహనాల ఇంజన్లకు కూడా నష్టం చేకూరుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక కంబాలచెరువు వద్ద నున్న మెగా పార్టీ రూమ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ నాయకులు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్, మాజీ డిప్యూటీ మేయర్ బొలిశెట్టి సత్యనారాయణ ప్రసాద్ (బాక్స్ ప్రసాద్), పోలుపల్లి నాగేశ్వరరావు, అమలాపురం నాయకుడు, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు మాట్లాడారు. రవాణా శాఖ ఎంవిఐల ద్వారా చేయించాల్సిన ఈ పరీక్షా విధానాన్ని ప్రైవేటుకి అప్పగించడంతో ఆన్‌లైన్ చలానా చార్జీలతో పాటు సమయం కూడా వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. తూర్పు గోదావరి జిల్లాకు ఒకే ఎటిఎస్ సెంటర్ రాజానగరంలో ఉందని, అక్కడ పరీక్షల నిర్వహణకు వెళ్లి వ్యయ ప్రయాసలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెద్ద వాహనాలకు 400, చిన్న వాహనాలకు 200 రూపాయల చొప్పున చార్జీలు కూడా పెంచడం జరిగిందన్నారు. పెద్ద వాహనానికి 1320, చిన్న వాహనానికి 920 చలానా కడుతున్నామని, ఆన్‌లైన్‌లో చలానా కట్టిన తరువాత అక్కడ 6 గంటలకు పైగా నిరీక్షించాల్సి వస్తోందని, పరీక్షల తరువాత ఒకే అయ్యిందో లేదో తెలియడానికి కనీసం వారం రోజులు సమయం తీసుకుంటున్నారని, అప్పటి వరకు వాహనాన్ని రోడ్డుపైకి తేవడానికి వీల్లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని వ్యతిరేకించాయన్నారు. అయితే గుజరాత్‌లో మాత్రం ఎటిఎస్ సెంటర్ లేదా ఎంవిఐ ఎవరి వద్దకైనా వెళ్లి ఫిట్‌నెస్ పరీక్ష చేయించుకునే వెసులుబాటు కల్పించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆ విధానాన్ని అమలు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని వేడుకున్నారు. కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ జూలై 1న శాంతియుతంగా చలో రాజానగరం ఎటిఎస్ సెంటర్‌కు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఆ రోజు మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎటువంటి వాహనాలు రోడ్డుపై తిరగడానికి వీల్లేదన్నారు. దీనిపై అన్ని ప్రాంతాలకు వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. గతంలో ఫిట్‌నెట్ సమయం ముగిస్తే రోజుకి 50 రూపాయల చొప్పున జరిమానా ఉండేదని,



దానిపై అన్ని కార్మిక సంఘాలు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంతో పోరాడటంతో రోజుకి 10 రూపాయలు వసూలు చేసేలా మార్చారన్నారు. ఎటిఎస్ సెంటర్లలో జరుగుతున్న అవినీతి భాగోతాన్ని కూడా త్వరలోనే బట్టబయలు చేస్తామని వెల్లడిరచారు. కూటమి ప్రభుత్వం ఫిట్ నెస్ పరీక్షా విధానంపై పునరాలోచన చేసి రవాణా రంగంలో లారీలు, చిన్నకార్లు, ఆటోలు, మినీ వ్యాన్ల యజమానులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నించాలని వారు కోరారు. వాహన మిత్ర పథకం ద్వారా గత ప్రభుత్వం 10 వేల రూపాయలు ప్రతీ ఏడాది ఆర్థిక సాయం చేసిందని, ఈ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. జేఏసీ పిలుపు మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూడా ఇదే తరహాలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని అమలాపురం నాయకుడు సత్తిరాజు తెలిపారు. సమావేశంలో వివిధ యూనియన్ల నాయకులు నరవ గోపాలకృష్ణ, సప్పా ఆదినారాయణ, ముచ్చకర్ల సత్యనారాయణ, దొమ్మేటి సోమ శంకర్, వెన్నా సత్యనారాయణ, కొండా లక్ష్మీ నరసింహారకావు, బొక్కం సింహాచలం, కోత్తూరు ముత్యాలరావు, ఎవివి సత్యనారాయణ, గొర్రెల శ్రీను, మద్దుల కిరణ్‌కుమార్, కాకినాడ కృష్ణ, అప్పారావు, గోపాలకృష్ణ, సురేష్ నాయుడు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## సాయిప్రియ సేవా సమితి 150 వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పిఠాపురం పశువుల సంతలో సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒక రోజు చొప్పున మధ్యాహ్నం పూట ఆంధ్రా అన్నదాత డొక్కా సీతమ్మ గుర్తుగా డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 150 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ చేబ్రోలు కేంద్రంగా తను వ్యవస్థాపక అధ్యక్షుడుగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నసదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళైన మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 150 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి మధ్యాహ్నం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 710 మందికి అన్నదానం చేశారు. ఈ ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన వారిని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.

## వేళంగిలో యోగాంధ్ర 2025 కార్యక్రమం.



**కాకినాడ రూరల్(కరప ) విశ్వం వాయిస్ న్యూస్:** 11వ యోగ అంతర్జాతీయదినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర 2025 కార్యక్రమంపిలుపు మేరకు శనివారం ఉదయం కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరపమండలం వేళంగిలో ఉపాధి శ్రామికులతో పంచాయతీ సిబ్బందితో మరియు కొంతమంది గ్రామస్తులతో పంచాయతీ కార్యదర్శి వీరభద్రరావు సమక్షంలో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈయన అక్కడ ఉన్న వాళ్ళతో యోగాసనాలు వేయించారు. యోగా అనేది ప్రపంచానికి భారతదేశము ఇచ్చిన గిఫ్ట్ అని యోగా ద్వారా మనమంతా ఆరోగ్యంగా ఉండొచ్చు అని ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో మన రాష్ట్ర ప్రజలు ఐదు లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని దీని ద్వారా మన రాష్ట్రం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించటానికి మన ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మన ప్రధాని నరేంద్రమోడీ, మనరాష్ట్రము ఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారు. ఈ యోగాంధ్ర 2025 కార్యక్రమం జరిపించడం చాలాసంతోషంగాఉందని,ఈకార్యక్రమంలోపాల్గొన్నప్రతిఒక్కరికి ధన్యవాదములు అని తెలిపారు.

## ఖరీఫ్‌కు సాగునీటి విడుదల

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలో ని ఖరీఫ్ పంటలకు సంబంధించి రైతులు మరియు వ్యవసాయ సౌకర్యార్థం సాగునీటిని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు విడుదల చేశారు. మొదటి పంట సాగు చేస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగుకు నీరు సరఫరా చేయాలని దేవుని ప్రార్థించుకుని కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు. నీటి సంఘాల ప్రతినిధులు అల్లూరి రామకృష్ణంరాజు, సాయి రాజు, గోవిందరాజు, శ్రీనివాస రావు శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూరి లక్ష్మణరావు, ఇరిగేషన్ ఏఈ అనూష, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పసిబిడ్డ మృతితో ఆసుపత్రి వద్ద ఆందోళన

**తాళ్ళరేవు,విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు ప్రభుత్వాసుపత్రిలో చిన బొడ్డు వెంకటయ్య పాలానికి చెందిన మాధురి అనే నెలలు నిండిన గర్భిణీ శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనివ్వగా ఆ బిడ్డ మరణించినట్లు కుటుంబీకులు తెలియజేశారు. ఆసుపత్రిలో డాక్టర్లు లేనందు వల్లే స్వీపర్ డెలివరీ చేయడం వల్ల బిడ్డ మరణించినట్లు తాళ్లరేవు మెయిన్ రోడ్డు పై బైఠాయించి ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు భారీ ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలను సుబ్బరాయుడు దిమ్మవద్ద నుండి కాకినాడ నుంచి వచ్చే వాహనాలను జాతీయ రహదారి 216 వైపు, యానం నుండి తాళ్ళరేవు వచ్చే వాహనాలను సైతం జాతీయ రహదారిపై పోలీసులు మళ్లించారు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వాసుపత్రుల్లో జరగడం విచారకరమని పలువురు నాయకులు పసిబిడ్డ కుటుంబానికి మద్దతుగా నిలిచారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి దారుణాలు చూడాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కని వస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వల్ల ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ప్రజలు కోల్పోతారని



కుటుంబస్తులు అన్నారు. సత్వరమే ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు ప్రజలు మద్దతుగా నిలిచారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజలకు నమ్మకం చేకూరే విధంగా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# దివ్యాంగ బాలికలకు “యోగ శిక్షణ






**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్థానిక కల్పనా సెంటర్ వద్ద గల మహర్షి సాంబమూర్తి దివ్యాంగుల బాలికల ఆశ్రమ పాఠశాల నందు దివ్యాంగ బాలికలకు ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ యోగ విద్య పీఠం రాష్ట్ర అధ్యక్షులు, యోగాచార్య చిట్టూరి చిట్టిబాబుచే ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది, సాంబమూర్తి ఆశ్రమ పాఠశాల చైర్మన్ శ్రీ జవహర్ ఆలీ విచ్చేసి ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. యోగతో మాత్రమే ప్రపంచాన్ని ఏకం చేయవచ్చని, విద్యార్థి దశ నుండి యోగాభ్యాసాన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని దివ్యాంగ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యోగాచార్య చిట్టిబాబు యోగ శిక్షకురాలు శ్రీమతి కల్పనతో కలసి దివ్యాంగ బాలికలకు ప్రత్యేక యోగ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా యోగాచార్య మాట్లాడుతూ యోగ ద్వారా అంతరంగిక పరిశుద్ధత, స్వస్థత, మనోబలం, ఆత్మవిశ్వాసం, సద్భావన, స్వీయ అవగాహన, చైతన్యంతో కూడిన జీవనం సాధ్యమవుతాయన్నారు.లి ఉచిత యోగ శిబిరాల్లో భాగంగా వారానికి ఒకరోజు హాస్టల్ నందు ఉచిత యోగ శిక్షణ అందిస్తామన్నారు. ఈ యోగాభ్యాస కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రామలక్ష్మి , జి. పద్మ తదితర ఉపాధ్యాయులు దివ్యాంగ చిన్నారులు పాల్గొన్నారు

# ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు.. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు. కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 450 మంది రెవెన్యూ ఉద్యోగులు వారి కుటుంబీకులు ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి కంటి శస్త్రచికిత్సలకు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో అత్యంత కీలక పాత్ర పోషించే రెవెన్యూ ఉద్యోగుల సౌకర్యార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప శుభ పరిణామం అని అన్నారు. నిత్యం సమయం లేకుండా ఉద్యోగ పరమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికి వ్యక్తిగత ఆరోగ్యాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆరోగ్యపరంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మరింత సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల అవసరాను దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసిన



కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారిని, డా.అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులను ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి డీబీఐ చైనులు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది కెవెస్వి.సుబ్బారావు, కృష్ణ, దుర్గాప్రసాద్ , రమణ మూర్తి ఇతర సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలి

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** మత్స్యసంపద సమృద్ధిగా లభించి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వేట విరామం అనంతరం మళ్ళీ సముద్రంలో వేటకు బయలుదేరే సమయంలో కాకినాడ ఎటిమొగ నందు కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ గణపతి, శ్రీ కాల భైరవస్వామి, శ్రీ మత్స్యనారాయణ, శ్రీ గంగమ్మ తల్లి అమ్మ వార్ల ఆల యంలో మత్స్యకారులు గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు. సముద్ర దేవతగా భావించే గంగమ్మ తల్లిని శాంతింపజేసి, సముద్రంలో ఎటువంటి ప్రమాదాలు కలగకుండా ఉండాలని ప్రార్థిస్తూ హెూమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి కుంభం సమర్పించి, ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. మత్స్య సంపద విరివిగా లభించాలి, మత్స్యకార కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేట ప్రారంభానికి ముందు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించడం మత్స్యకారుల ఆధ్యాత్మిక విశ్వాసానికి నిదర్శనమని, సముద్రం మత్స్యకారులకు జీవనాధారం కావడంతో గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుతూ శ్రద్ధాభక్తులతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత వైసీపీ



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మత్స్య కారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మత్స్య కారులు కొలిచే గంగమ్మ తల్లి కృపాకటాక్షంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని, మత్స్య కార సమస్యలపై అపారమైన అవగాహన కల్గిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో మత్స్య కారులను అన్ని విధాలా ఆదుకొని వారిలో ఆత్మస్థర్యం నింపారని, ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధం అమలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, వేట విరామం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం తరుపున రూ. 20 వెల రూపాయలు చొప్పున అందజేసి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అన్నారు. రెండు నెలల వేట విరామం అనంతరం తిరిగి సముద్రంలోకి వేటకు వెళ్లే ముందు మత్స్యకారులు గంగమ్మ తల్లికి పూజలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారమని దానిలో భాగంగా కాకినాడ మెకనైజ్డ్ ఫిషింగ్ బొట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమం మరియు అన్నదానం చేపట్టడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సంగాని నాగేశ్వరరావు, మత్స్య కార నాయకులు బలసాడి రంగారావు, పినపోతు తాతరావు, ఉపాధ్యక్షులు మల్లాడి రాజు, పాలెపు ధర్మారావు, లంకే నూకరాజు, ప్రధాన కార్యదర్శి నాటి ధర్మారావు, కార్యదర్శిలు చెక్కా లక్ష్మణరావు, వనమాడి కోయ రాజు, పినపోతు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లు లంకాడి వీర్రాజు, కొంపెల్ల రాంబాబు, పొన్నాడ లోకేష్ వర్మ, పేమ్మాడి విశాఖ, ట్రజరర్ చింతా పెద్రాజు, సంగాని ధర్మా రావు, తదితరులు ఉన్నారు.

## షెల్టరు ఏర్పాటుకు లయన్స్ క్లబ్ ద్వారా ఆర్థిక సహాయం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని జెల్లావారి పేట గ్రామానికి చెందిన ఎవరు లేని అనాధ అయినటువంటి నేరేడుమిల్లి ఏడుకొండలుకు తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ద్వారా దాత గొల్లపాలెం లయన్స్ క్లబ్ సెక్రటరీ జక్కన రాజేష్ 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఏడుకొండలు అభాగ్యుడు వికలాంగుడు ఎవరూ లేని వ్యక్తి అని సరైన గృహం లేక ఇబ్బందులు పడుతుంటే లయన్స్ క్లబ్ దాతలు ద్వారా ఆహారము మరియు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తాళ్లరేవు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం 897 వ రోజు అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం ద్వారా భోజనములు ఫ్రూట్స్ దాత కుటుంబ సభ్యుల ద్వారా అందజేసినట్లు తెలిపారు. దాతలు తమ సహాయ సహకారాల ద్వారా ఎందరో అభాగ్యులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారని, దాతలను లయన్స్ క్లబ్ సభ్యులు చైర్ పర్సన్ అభినందించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన చాలా బాధాకరం



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ విమానాశ్రయం దగ్గరలోని మేఘానియా ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడం అందులో ఉన్న ప్రయాణికులు ఒక్కరు తప్ప అందరూ మరణించడం చాలా హృదయ విధారకరమని, విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు జక్కల ప్రసాద్ బాబు, పోలేకుర్రు గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్లమూరి సతీష్, ప్రధాన కార్యదర్శి సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్ లు తెలిపారు. బీ జే మెడికల్ కాలేజీ పైన కూలిపోవడంతో ఎంతో భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థులు ఇప్పటివరకు సుమారు 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని నాయకులు తెలియజేశారు. బాధితు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## తల్లికి వందనం నిధులు ఐదుగురు పిల్లలకు జమ

### ఆనందం వ్యక్తం చేసిన గృహిణి



**పెద్దాపురం డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పట్నం 31 వ వార్డు భాస్కర్ కాలనీ కి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబనికి చెందిన గృహిణికి తల్లికి వందనం పథకం ద్వారా ఐదుగురు పిల్లలకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన నగదును తల్లులు ఖాతాలోకి జమ అవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం ద్వరా లబ్దిపొందిన ఆ కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, డీసీసీబీ చైర్మన్, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు విద్యార్థులను పలకరంచి ఉన్నతమైన చదువు చదివించాలని విద్యార్థులు విద్యార్థుల్ని ఆశీర్వదించారు .ఆ కుటుంబ సంతోషాన్ని వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సామర్లకోట పట్టణ అధ్యక్షులు సరోజ వాసు,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కౌన్సిలర్ బలుసు వాసు,గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, నియోజకవర్గ సమన్వయకర్త మంచం సాయిబాబు,మడగల శ్యామ్ కుమార్, చినబాబు, తుమ్మల ప్రసాద్, అత్తిలి కృష్ణ, అత్తిలి సతీష్, తుమ్మల శ్రీను,కమిరెడ్డి సాయి నాయుడు కూటమి నాయకులు పాల్గొన్నారు

## జూన్ 16 న సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ డెస్క్:** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూన్ 16 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలే నప్పుడు, వారి యొక్క అర్జీలను (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చిరు వ్యాపారుల కు కాకినాడ ఐడిఎ చేయూత




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన చిరు వ్యాపారుల కు వారి వ్యాపార నిమిత్తం నీడ ఇచ్చే గొడుగులు మరియు స్టాండ్ లు అందించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" మానవాళికి సేవ చేయడం అంటే దేవునికి సేవ చేయడమే" అని,తోటివారికి సహాయం చేయడం ద్వారా దైవాన్ని సేవించవచ్చని అన్నారు. ఈ వేసవి వేడి వలన చిరు వ్యాపారులకు కష్టం గా ఉందని మాకు తెలియచేసిన వెంఠనే వారికి ఈ పెద్ద గొడుగులు అందచేయడం జరిగిందని అన్నారు.ఈ గొడుగులు వలన వారు ఎండ వేడిమి కి లోనుకాకుండా మంచి ఆరోగ్యం తో ఉంటారని అన్నారు. ఈ గొడుగు లు స్వీకరించిన రాజు మరియు శ్రీనివాస్ మాట్లాడుతూ" మాకు వ్యాపార నిమిత్తం ఈ వేసవికాలం కష్టంగా ఉన్నదని తెలిపిన వెంటనే స్పందించిన కాకినాడ ఐడిఎ సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా నాగేంద్ర, డా యేరూష ,డా చైతన్య ,భవాని, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో యోగాంధ్ర విజయవంతం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి యోగా గురువు ఎన్ శివశంకర్ ప్రాణాయామం ఆసనాలను ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మే 21 వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో యోగాంధ్ర 2025 పేరుతో వివిధ రకాల యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "వన్ ఎర్త్ - వన్ హెల్త్" నినాదంతో అందరూ యోగ సాధన చేయాలని చెప్పారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థాయిలో ఈ నెల 18వ తేదీన మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని, విశ్వవిద్యాలయం ప్రాంగణం తో పాటు అనుబంధ కళాశాలలు దీనిలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. పీఓ లు, కళాశాలల యాజమాన్యాలు యోగాంధ్ర ప్రోగ్రామ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే విద్యార్థుల అందరూ యోగాంధ్ర పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విధంగా అధ్యాపకులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా మూసివేసిన భాగ్యనగర్ క్లోరైడ్ ఫ్యాక్టరీని తక్షణం తెరిపించాలి.

### మూసివేసిన కాలానికి వేతనాలు చెల్లించాలి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు

**కాకినాడ పారిశ్రామికం, విశ్వం వాయిస్ న్యూస్:** సగ్గోండ లో అక్రమంగా మూసివేసిన భాగ్యనగర్ క్లోరైడ్ ఫ్యాక్టరీని యాజమాన్యం తక్షణమే తెరవాలని డిమాండ్ చేస్తూ ఆ ఫ్యాక్టరీ కార్మికులు మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ నేతలు రిలే దీక్షా శిబిరాన్ని శనివారం ఉదయం సందర్శించారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో హైకోర్టు న్యాయవాది, యూనియన్ లీగల్ అడ్వైజర్ ఎన్ శ్రీమన్నారాయణ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యేసు, రాష్ట్ర కోశాధికారి జి ఆదినారాయణమూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ రఘువులు, ఏఐకేఎంఎస్ నాయకులు జి బాలరాజు ఉన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు సంఘం పెట్టుకుంటే నాయకులను తొలగించడం అంటే అన్ఫైర్ లేబర్ ప్రాక్టీస్ కింద నేరమని, అందుకు యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. యాజమాన్యం తక్షణం కార్మికుల సంఘాన్ని గుర్తించి, ఫ్యాక్టరీని తెరిపించి, తొలగించిన



కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ అధికారుల ముందు తొలగించిన వారిని విధుల్లోకి తీసుకుంటా మని ప్రకటించి, కుట్రపూరితంగా ఫ్యాక్టరీని మూసేయడం చట్ట వ్యతిరేకం అన్నారు. యాజమాన్యం ఫ్యాక్టరీని సిక్ ఇండస్ట్రీ గా ప్రకటించి ప్రభుత్వం ద్వారా రాయితీలు పొందాలని చూస్తుందని ఎద్దేవా చేశారు. తక్షణం ప్రభుత్వ అధికారులు, లేబర్ అధికారులు యాజమాన్యాన్ని ఒప్పించి, ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఫ్యాక్టరీ పెట్టడానికి ప్రభుత్వం నుంచి అనేక రాయితీలు పొందిందని, వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అందుకు విరుద్ధంగా యాజమాన్యం తమ స్వార్ధ ప్రయోజనాల కోసం, బి ఐ ఎఫ్ ఆర్ లో సిక్క్ ఇండస్ట్రియల్ గా నమోదు చేయించుకుని రాయితీలు పొందాలని చూస్తుందని విమర్శించారు. ఆ ఫ్యాక్టరీ అభివృద్ధికి కార్మికులు ఎనలేని శ్రమ చేశారని, కార్మికుల శ్రమ ద్వారా అనేక రెట్లు లాభాలు పొందిన యాజమాన్యం తన స్వార్ధ ప్రయోజనాల కోసం ఫ్యాక్టరీ మూసివేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. తొలగించిన కార్మికులకు ప్రజల మద్దతు ఉందని, ఐఎఫ్టియు జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో కార్మికుల పోరాటానికి అండగా ఉంటుందని రాష్ట్ర నాయకులు ఎం యేసు, జి ఆదినారాయణమూర్తి, ఆర్ రఘువులు సంఘీభావం ప్రకటించారు. ఈనెల 16వ తేదీ ఆర్డీవో సమక్షంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) తో జరిగే చర్చల్లో ఫ్యాక్టరీ తెరవకపోతే ప్రజా మద్దతుతో భవిష్యత్తు పోరాటాన్ని ఉదృతం చేయడానికి కార్మికుల సిద్ధం కావాలని యూనియన్ లీగల్ అడ్వైజర్ శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుపై సవాలక్ష ఆంక్షలు,కుంటి సాకులా

**కాకినాడ సిటీ,విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం పథకం చదువుకున్న పిల్లలందరికీ అమలు చేయలేకే ఆంక్షలు కుట్ర అని శనివారం ఉదయం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా తల్లికి వందనం పథకాన్ని జూన్ 12వ తేదీన మంజూరు చేసిందని, ఈ పథకం చదువుకునే పిల్లలందరికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకే ఆంక్షలు కుట్రలు విధిస్తుందని ఆయన అన్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది ఉన్నా వారందరికీ పథకాలు అమలు చేస్తానని చెబుతూనే మరోపక్క విద్యుత్ యూనిట్ లు 300 దాటిన వారికి పథకాలు లేవని, నెలసరి ఆదాయం 12000 మించరాదని కుంటు సాకులు చెబుతూ పథకాలు నిలుపుదల చేస్తున్నారని, విద్యార్థుల తల్లులు మహిళలందరూ తల్లికి వందనం పథకం అమలుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలు అడియాసగా మిగిలాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఈ ప్రభుత్వం విధిస్తుందని, గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పాలనలో ఏమాత్రం తేడా లేదని దొందు దొందేనని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులకు, కనీసం కూలీలకు కూడా తల్లికి వందన పథకం అమలు కాలేదని ఆయన అన్నారు. 47 వార్డు సచివాలయంలో ఒక్క %దీ%లోనే ప్రభుత్వం సెలెక్ట్ చేసిన లిస్టులో ప్రకారం మొత్తం 391 లో ఉంటే అందులో 226 మంది పిల్లలకు మాత్రమే తల్లికి వందన పథకం మంజూరు అయిందని, మిగతా 165 మందికి విద్యుత్ వినియోగం 3%౫%0యూనిట్లు దాటిందని, కుటుంబ నెలసరి ఆదాయం 12 వేల రూపాయలు దాటిందని కుంటి సాకులు చూపుతున్నారని, అధిక శాతం మందికి ఇవే కారణాలని, పథకాలు ఒక్క సచివాలయం %దీ% లోనే ఇన్ని ఆంక్షలు ఉంటే జిల్లా వ్యాప్తంగా ఎన్ని సచివాలయాల్లో ఎన్ని ఆంక్షలు విధించారో ప్రజలు గమనిస్తున్నారని, పథకాలు ఎగ్గొట్టడానికే ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఈ పథకాలు పదవ తరగతి పిల్లలకు,ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పిల్లలకు ఏ ఒక్కరికి అమలు చేయలేదని, ఈ పథకాలు కేవలం పత్రిక ప్రచార ఆర్భాటాలకు, తల్లికి వందన పథకం పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా పథకం అమలు తీరు ఉన్నదని, ప్రజలకి అందరికీ పూర్తిస్థాయిలో పథకాలు అందలేదని తల్లులు అందరూ ఆవేదనలు చేస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధిగా చదువుకునే పిల్లలందరికీ పూర్తిస్థాయిలో ఆంక్షలు ఎత్తివేసి పథకాల అమలు చేయాలని, లేకుంటే మహిళల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు.



# అందరూ రక్తదానం చేయాలి : పసుమర్తి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రక్తదానం చేయడం ద్వారా ఎంతో మందిని కాపాడిన వారవుతామని శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని స్థానిక నూకాలమ్మ గుడి సమీపాన ఉన్న పోలిశెట్టి ప్లాజాలో అక్షయ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత అక్షయ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ కె. ప్రణీత్ స్వచ్ఛంద రక్తదాత లకు స్వాగతం పలికి రక్తదానం చేయడం వల్ల కలిగే ఫలితాలను ప్రయోజనాలను వివరించారు. రక్త దాతలకు ప్రత్యేక ఇన్సూరెన్స్ కవరేజీ అమలవుతుందని, అంతేకాక సంవత్సరం కాలంలో ఏదైనా ఇబ్బందులు ఎదురవుతే రక్తాన్ని సకాలంలో అందించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన ప్రత్యేక ఐడి కార్డు కూడా దాతలకు ఇస్తామన్నారు. స్వచ్ఛంద రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన కోరారు .ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం అక్షయ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా పశుమర్తి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆ రక్తదానం చేయడం ద్వారా కనీసం ముగ్గురి ప్రాణాలను కాపాడగలమని వివరించారు .ప్రమాద బారిన పడిన వారికి ,ఆపరేషన్ నిమిత్తం వెళుతున్న వ్యక్తులకు ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రక్తదానంపై నేటికీ అపోహలు ఉండడం దురదృష్టకరమ ని అన్నారు. సకాలంలో రక్తం లభ్యం కాక మృత్యువాత పడుతున్న వారి సంఖ్య పరిశీలిస్తే ఆందోళన కలిగిస్తోందని అన్నారు. రక్తం తయారయ్యే వస్తువు కాదని కేవలం మానవ దేహంలో నే లభిస్తుందని ఆయన చెప్పారు. కనీసం నాలుగు నెలలకు ఒకసారి అయినా రక్తాన్ని సమీప బ్లడ్ బ్యాంకులో ఇవ్వడం ద్వారా సమాజానికి మన వంతు కర్తవ్యం చేసినట్లు అవుతామని ఆయన చెప్పారు. ఆ రక్తదానం చేసేవారు ఆరోగ్యవంతులుగానే




ఉంటారని, రక్తం త్వరగా తిరిగి ఉత్పత్తి అవడం ద్వారా ఆ వ్యక్తి ఎటువంటి భయపడవలసిన అవసరం లేదన్నారు. అక్షయ బ్లడ్ బ్యాంకు నిర్వహణ ఎంతో అద్భుతంగా ఉందని సిబ్బంది కూడా దాతలపట్ల ఎంతో గౌరవభావాన్ని ప్రకటించడమే కాక తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడంలో ప్రత్యేకతలు తీసుకుంటున్నారని పశుమర్తి సత్యనారాయణ కొనియాడారు. బ్లడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ ఈరోజు 20 మంది దాకా స్వచ్ఛంద రక్తదానం చేస్తారని ఆమోదం తెలిపారని చెప్పారు. రక్తదానం చేయడం గొప్ప సామాజిక సంఘ సేవగా ఆయన ప్రస్తావిస్తూ యువతలో రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం పసుమర్తి సత్యనారాయణమూర్తికి స్వచ్ఛంద రక్తదాన సర్టిఫికెట్ ను అందజేసి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం.




**కాకినాడ సిటీ , విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినివిద్యార్థులకు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థ ప్రతిభా పురస్కారాలు అందించింది.సంస్థ ప్రెసిడెంట్ ఎండి హలీమ్ అధ్యక్షతన కాకినాడ అర్బన్ మరియు రూరల్ ప్రాంతాల హై స్కూల్స్ లో చదివి ఎస్ఎస్సీ(%బూజ%) మార్చ్ 2025 స్కూల్ టాపర్స్ మరియు మెరిట్ విద్యార్థులకు శనివారం కాకినాడ సాంబమూర్తినగర్ రెవిన్యూ కాలనీ లో ఉన్న హబీబియా కల్యాణమండపములో జరిగిన కార్యక్రమంలో 41 స్కూల్స్ నుండి 94 మందికి పుర ప్రముఖుల సమక్షములో సత్కారము జరిగినది. ఈ 41 స్కూల్స్ లో 14 మునిసిపల్ స్కూల్స్, 04 గవర్నమెంట్ స్కూల్స్, 09 జిల్లా పరిషద్ స్కూల్స్,03 ఎయిడెడ్ స్కూల్స్, 11 ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయి. మొత్తం విద్యార్థుల సంఖ్య 94. వారిలో బాలురు 36, బాలికలు 58. ఈ 94 మంది విద్యార్థులలో 32 మంది ముస్లిం విద్యార్థులు, 62 మంది ముస్లిమేతర విద్యార్థులు ఉన్నారు. 62 మంది ముస్లిమేతర విద్యార్థుల లో 23 మంది బాలురు, 39 మంది బాలికలు ఉన్నారు. 32 మంది ముస్లిం విద్యార్థులలో 13 మంది బాలురు, 19 మంది బాలికలు ఉన్నారు. బాలుర కంటే బాలికలే అధిక సంఖ్యలో ఉండడం విశేషం. విద్యార్థులకు నైతిక విలువలు గూర్చి అఖిల్ అలీ బోధించగా ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు అబ్దుల్ అజీజ్ ఉన్నత చదువులపై అవగాహన మరియు ఉత్తేజపరచడం జరిగినది. సంస్థ అధ్యక్షులు ఎంపిజె చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. సంస్థ లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ ఏజాజుద్దిన్విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ముఖ్య అతిథి జీలాని పిల్లలను శ్రద్ధతో చదివిస్తున్నందులకు తల్లిదండ్రులను అభినందించారు. ప్రముఖ న్యాయవాది జవహర్ అలీ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. ఆడిటర్ నిహారిక విద్యార్థులు ఉన్నత పదవులను అధీష్టించి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిజె సభ్యులు, తల్లిదండ్రులు,పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరమండల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంఘ అధ్యక్షురాలు అయిన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు ప్రతినెల అందజేస్తున్నామని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఒకరికి సేవ చేయడంలో లేదా సహకరించడంలో ఉన్న సంతృప్తి ఎనలేనిదన్నారు. పౌరులకు సేవ చేయడానికి భగవంతుడు మానవ జన్మని ప్రసాదించాడనే భావనను గుర్తించి ప్రతి ఒక్కరూ సేవలో తరించాలని అన్నారు. ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్న కోరమండల్ మహిళా సంక్షేమ సంఘ సభ్యులు అభినందనీయులని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి శ్రీదేవి ,సభ్యులు లక్ష్మీ సృజన, మోహిని కుమారి, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, శిరీష ,బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని సంక్షేమానికి పెద్దపీట వేసేమని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించామని 67 లక్షల 27 వేల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 15000 చొప్పున 8745 కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు.తల్లికి వందనంపైవైసిపి నాయకులు గుబులపడి విషం కక్కుతున్నారని అన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద 15000 ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారనీ రూ 2000 లోకేష్ జేబులోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారనీ ఈ సందర్భంగా ద్వాజమెత్తరు. అలాగే వైసీపీ పాలనలో 13000 ఇచ్చారు అంటే 2000 జగన్ జేబులోకి పోయాయా తాడేపల్లి ప్యాలస్ కు చేరాయా జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67. 27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. కుటుంబంలో ఒక్కరికే అనే శరతు పెట్టి పేద మధ్యతరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తాను మేనమామ గా చెబుతున్నాను అని మాటలు చెప్పి బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసింది మీరు కాదా2019 ఎన్నికల ప్రచారంలో మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూపాయలు 15000 చొప్పున ఇస్తాము అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికి 13000 ఇస్తామని నాలుక మడత పెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చుని జగన్ రెడ్డి విషప్రచారం చేస్తున్నాడనీ అన్నారు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. వైసిపి హయాంలో ఈ పథకం కోసం కేవలం 5000 కోట్లు ఖర్చు పెడితే కూటమి ప్రభుత్వం పదివేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనీ.రూ 2000 లోకేష్ బాబు కొట్టేసారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి.విద్యార్థులకు పెట్టే చిక్కీలు కోడిగుడ్లు కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకునే నీచ చరిత్ర మీదనీ గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు పడతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేచి చూసేవారన్నారు.నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులు తల్లుల ఖాతాలో నగదు జమయ్యాయి. అంటే విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందనీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి అండ్ కో మాత్రం కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారనీ ఈ సందర్భంగా తెలియజేసారు.

# కోటనందూరు - కత్తిపూడి భారీ వాహనాల్ని నిలపేయండి



న్యాయం జరక్కంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా

ప్రజల పక్షాన అమీతుమీకి సిద్ధమైన జనసేన మేకల కృష్ణ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కోటనందూరు – కత్తిపూడి రోడ్లు భవనాలశాఖ ప్రజా సేవల రవాణా రహదారిపై ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘించి రవాణా చేస్తున్న భారీ లారీలను తక్షణం నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు. ఏవిధమైన రవాణా అనుమతులూ లేకుండా రవాణా నియమ నిబంధనలూ పాటించకుండా అతి బరువు, భారీ వేగంతో గుత్త వాణిజ్య, వ్యాపార సంస్థలకు నల్ల రాయి, ఎర్ర రాయి, గ్రావెల్, చెరువుల మట్టిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఈ భారీ వాహనాలు ప్రజలకు, మూగ జీవాలను ప్రమాదాలకు గురిచేస్తూ ఉన్నాయి. మరో పక్క పర్యావరణ, వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇలా ఒకటా, రెండా అనేక సంవత్సరాలుగా జరుగు తున్నది. ఈ వాహనాల విధ్వంస, ప్రమాద క్రీడను నిరసిస్తూ ప్రజలు వివిధ సందర్భాల్లో ఉద్యమించారు. వాహనాలను అడ్డుకున్నారు. ఐతే ఈ విధంగా కడపటి సారి ఉద్యమించిన యువకులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో పోలీసు కేసులు నమోదు అయ్యాయి. దీంతో కాస్త సద్దుమణిగినట్లు కనిపించిన పైరజా వ్యతిరేకత కాస్తా ఆ పార్టీ ఘోర పరాజయంతో ఇప్పుడు నెమ్మదిగా పురుడు పోసుకుంటున్నది. తాడూ బొంగరం లేదన్నట్టు దిశా నిర్దేశం లేని ప్రజా పోరాటానికి కాకినాడ జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు, శంఖవరం జనసేన పార్టీ అధ్యక్షుడు, సాయిప్రియా సేవా సమితి కార్యదర్శి, స్వయం సేవాకర్త మేకల కృష్ణ ఆశా కిరణంగా అవతరించాడు. ఎంతటి గొప్ప ప్రయాణమైనా తొలుత ఒక అడుగుతోనే మొదలవుతుందన్న సామెత స్ఫూర్తితో ఈయన పూనుకుని అక్రమ, అనధికార, ప్రభుత్వ నిబంధనలను పాటించని భారీ, వాహన సామర్థ్యాన్ని మించి అతి బరువు సరుకును రవాణా చేస్తున్న లారీల రవాణాను 15 రోజుల్లో భేషరతుగా నిలిపి వేయాలని ప్రభుత్వ యంత్రాంగాలకు కట్టకడపటి శ్రీముఖం జారీ చేసారు. తన ముందు తన పార్టీ, తన వెనుక బాధిత ప్రజలూ ఉన్నారా లేదన్నది చూడకుండా ప్రజా శ్రేయస్సు కోరుతూ ప్రభుత్వ శాఖలకూ, పెట్టుబడిదారీ గుత్త సంస్థల యాజమాన్యాలకూ, వీరిచ్చిన లంచాల సొమ్ము మెక్కుతున్న రాజకీయ పక్షాలకూ వ్యతిరేకంగా తన శక్తి, యుక్తులను ఒడ్డడానికి మేకల కృష్ణ సంసిద్ధులు అయ్యారు. ఈ పోరులో చివరకు తానొక్కడినే సమిధ కావడానికైనా సరే తెగించిన ఈయన రౌతులపూడి రోడ్లు, భవనాలశాఖ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, శంఖవరం, రౌతులపూడి తహశీల్దార్లకు, రౌతులపూడి, అన్నవరం పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లకు, రౌతులపూడి, శంఖవరం మండలాల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికార్లకు మేకల కృష్ణ 7 పేజీల రిజిస్టర్డ్ పోస్టు శ్రీముఖాలను అందజేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు, భవనాలుశాఖ కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి కాంక్రీటు తారు రోడ్లను నిర్మిస్తున్నది. ఈ రోడ్లు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం కనీసం మూడు నుండి ఐదు సంవత్సరాల కాలం పాటు సక్రమంగా మన్నిక కావలసి యున్నది. కానీ ఈ రోడ్లపై వ్యాపార సంబంధ అతి బరువులు కలిగిన భారత్ బెంజ్, ఇతర కంపెనీలకు చెందిన లారీల్లో నల్లరాయి, మెటల్, గ్రావెల్, లేట్రేట్, మట్టిని పరిమితికి మించిన బరువుతో రవాణా చేస్తున్నందువల్ల అతి తక్కువ కాలంలోనే చిద్రంమైపోయి గోతులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా పూర్తి హక్కులు గల ప్రజలు గోతులు పడిన రోడ్డు పైనే ప్రయాణించే దుస్థితి ఏర్పడింది. సదరు గోతుల ప్రయాణంలో శారీరక, మానసిక శ్రమతోనే ప్రయాణాలు కొనసాగించవలసి వస్తోంది. 2024 ఎన్.డి.ఏ. సంకీర్ణ క్రొత్త ప్రభుత్వం ఈ రహదారిలో అక్కడక్కడా మరామత్తులు చేసి కొన్ని చోట్ల రోడ్డు వేసిన ఆరు నెలలకే సంత పైడిపాల నుండి కత్తిపూడి వరకూ పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఐనప్పటికీ ఆర్,బి శాఖ రౌతులపూడి సెక్షన్ ఏఈ., తుని సబ్ డివిజన్ డిఈ, ఇతర సూపర్వైజర్లు చూస్తున్నారే తప్ప ఈ రోడ్డు శిధిలావవస్థకు చేరడానికి కారణమైన అనుమతులు లేని లారీలపై ఇప్పటి వరకూ పోలీసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టరుకు ఫిర్యాదు చేయలేదు. ఇలా ఫిర్యాదు చేయక పోవడానికి తుని, రౌతులపూడి ఆర్ బి శాఖ ఎ.ఇ. ఏవిధమైన ప్రయోజనాలను ఆశించారో తెలియదు. ఏవిధమైన అనుమతులు లేకుండా అతి బరువుతో నియమ నిబంధనలకు విరుద్దంగా ప్రయాణిస్తున్న లారీలను ఆపకుండా ఏవిధమైన ఫిర్యాదు చేయకుండా సదరు లారీలకు మౌఖిక అనుమతులను ఆర్,బి శాఖ అధికారులే ఇచ్చినట్లుగా తెలుస్తోంది. కోటనందూరు – కత్తిపూడి రోడ్డులో అధిక బరువు లారీలను ఈ జూన్ 9 తేదీ నుండి 15 రోజులు లోపు సదరు లారీలను నిలుపుదల చేయకపోతే సంబంధిత అధికారుల సేవా లోపం, లంచగొండితనం కలదని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం వారి సేవా లోపాలపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తానని మేకల కృష్ణ శ్రీముఖం (అల్టిమేటం) జారీ చేశారు.

## కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జనసముద్రం గా మారిన క్షేత్రం ఆదాయం



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 14. విశ్వం వాయిస్ న్యూస్.** శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 19606 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 5820 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 2104 సుప్రభాతం దర్శనం టికెట్లు 100 తులాభారం టిక్కెట్లు 10 కళ్యాణ కట్ట టిక్కెట్లు 874 లడ్డు ప్రసాదం విక్రయిం 43147 పులిహోర ప్రసాదం విక్రయిం 25213 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,50,137/- లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 98,060/- లు ఇతర విరాళం ద్వారా 7,139/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 2,035/- ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 9,80,300/- లు విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 11,64,000/- లు వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 23,48,064/- లు
తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 500/- కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 34,960/- సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 40,000/- లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 6,47,205/- పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 2,52,130/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,91,375/-మొత్తం రుసుము రూ: 60,15,905/-వచ్చిందని డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం చక్రధర్ రావు తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించేందుకు పోటెత్తిన భక్తులు



**అంతర్వేది విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 14** సఖినేటిపల్లి మండలం , అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు జేష్ఠ మాసం బహుళ తదియ , శనివారం సందర్భముగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకొనియున్నారు. స్వామి వారి సన్నిదిలో ప్రతి నిత్యం నిర్వహించే శ్రీ నారసింహ సుదర్శన హెూమం నందు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని , తీర్ద ప్రసాదములు స్వీకరించారు. తదనంతరం స్వామి వారి ఆలయములో అత్యంత ప్రాచుర్యం పొందిన నిత్యాన్నదానం నందు సుమారు 3000 మంది స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించారు. ఈ కార్యక్రమములలో భక్తులకు ఏవిదమైన అసౌకర్యములు కలగకుండా , క్యు లైన్ , మంచినీటి సదుపాయం , మొదలగు ఏర్పాట్లు ఆలయ సిబ్బంది చేసియున్నారు.

## రెడ్డి చిన్ని హఠాత్ మరణం అందరినీ కలిసి వేసింది



**కొత్తపేట జూన్ 14. విశ్వం వాయిస్ న్యూస్.** ఆవిడి చప్పిడి వారి పాలెం గ్రామానికి చెందిన రెడ్డి చిన్ని చిన్నవయసులో మృతి చెందటం చాలా బాధాకరం.అందరితోనూ కలిసి మెలిసి ఉండే రెడ్డి చిన్ని హఠాత్ మరణం అందరినీ కలిసి వేసింది.చిన్నికి ఇద్దరు పిల్లలు.ఒకరికి నాలుగు మరొక ఆరు సంవత్సరాలు ఇద్దరూ చిన్న పిల్లలు ఏమీ తెలియని వయసు వారికి తండ్రి లేని లోటును తీర్చలేనిది. ఇటువంటి హఠాత్ మరణాలు కుటుంబాన్ని దుంఖసాగరంలో ముంచేత్తుతాయి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ చిన్నికి నివాళులర్పించడం జరిగిందని అన్నారు రెడ్డి రామకృష్ణ,రెడ్డి తాతాజీ రెడ్డి చంటి వనచర్ల భూషణం రెడ్డి బ్రహ్మజీ గుబ్బల మూర్తి బొక్క ప్రసాద్ తదితరులు పరామర్శించారు.

## అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం ప్రమాదం దేశాన్ని కదిలించింది

బీజేపీ మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు



**కొత్తపేట,ఆత్రేయపురం,జూన్ 14.విశ్వం వాయిస్ న్యూస్.** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం గురించి ఆత్రేయపురం మండల బీజేపీ అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో 229 మంది ప్రయాణికులు,12 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని,అలాగే విమానం కూలిన మెడికల్ హాస్పిటల్ హాస్టల్ భవనంలో ఉన్న వైద్య విద్యార్థులు, నర్సులు సహా మరో 25 మంది మరణించడం హృదయ విదారక ఘటనగా పేర్కొన్నారు.ఈ విషాదకర ఘటన యావత్ దేశాన్ని కదిలించివేసింది.మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను, అని ఆయన పేర్కొన్నారు.దేశ చరిత్రలో జరిగిన అతిపెద్ద విమాన ప్రమాదాల్లో ఒకటిగా గుర్తుంచుకుంటారన్నారు.
ఈ విషాదం నుంచి బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని,భగవంతుడు వారికి ధైర్యం ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

## అలయన్స్ క్లబ్ శరవణ ఆధ్వర్యంలో రక్తదానం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** లయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్త దాతలు దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం స్థానిక రోటరీ బ్లడ్ బ్యాంక్లో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు ముందుగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. క్లబ్ కార్యదర్శి దూళిపూడి రామకృష్ణ, జిల్లా ఛైర్మన్ పడాల సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు కోలా సాయిబాబా, వి గోవింద్, జి జయసూర్య, బి వెంకట లచ్చారావు, ఎం సతీష్, యాళ్ళ గోపీకృష్ణలు రక్తదానం చేసి సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ పెంకే గోవిందరాజు హాజరై క్లబ్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రోగ్రామ్ చైర్మన్ టిఆర్ ఠాగూర్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తరమైన కార్యమని వివరించారు. పూర్వ జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి సభ్యులను అభినందించారు. క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ దిలీప్ కుమార్ సదనాని ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రణాళిక, లక్ష్యాలను వివరించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి కామరాజు మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను రక్షించగలదని చెప్పారు. ఈ సందర్భంగా యక్కల వీరమోహన్ రావు, పి సేతు మాధవరావు, క్లబ్ కోశాధికారి దామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని రక్తదాన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, శక్తి యాప్ వినియోగం ప్రజలకు వివరించాలి

**జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్**



**కిర్లంపూడి , విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ గ్రామాల్లో సైబర్ నేరాలు, శక్తి యాప్ గురించి , క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, యాంటీ ర్యాగింగ్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్, యాంటీ సోషల్ ఈవిల్స్, డ్రగ్స్ వద్దు బ్రో, పబ్లిక్ ప్లేసెస్ లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు గురించి, వివిధ రకాల జూద క్రీడలు, బెట్టింగు ల నివారణ గురించి ఇంటి దొంగతనాలు స్నాచింగ్లు మరియు బైక్ దొంగతనాల గురించి గ్రామస్తులలో అవగాహన కల్పించడం ద్వారా ప్రజలు మోసపోకుండా, నేరాల బారిన పడకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం కిర్లంపూడి పోలీస్ స్టేషన్ వద్ద కిర్లంపూడి మండల లోని గ్రామ పెద్దలకు వివిధ రకాల సైబర్ నేరాలు మరియు మోసాల గురించి, ప్రాపర్టీ నేరాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు , శక్తి యాప్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ వలన ఉపయోగాలు, డ్రగ్స్ వద్దు బ్రో, పబ్లిక్ ప్లేసెస్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు , వాటి ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించి ,తమ తమ గ్రామాలలో వారి గ్రామస్థులకు ఈ పై విషయాల మీద అవగాహన కల్పించి తమ గ్రామాలలోని ప్రజలు ఎటువంటి మోసాలకు,నేరాలకు గురి కాకుండా చూడాలని, అలాగే మహిళలు ఎటువంటి వేధింపులకు గురికాకుండా చూడాలని కోరట%శీ% జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, కిర్లంపూడి ఎస్సై శ్రీ జి సతీష్ పాల్గొన్నారు .

## సమాజసేవ లో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్

కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం




**కాకినాడ సిటీ , విశ్వం వాయిస్ న్యూస్:** నిరుపేదలకు, వృద్ధులకు సమాజంలో సేవలు చేయడం యజ్ఞం వంటిదని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం తెలిపారు. కాకినాడ శివారు రామేశ్వరంలో ప్రముఖ అడ్వకేట్ గునిపే బాలాజీ చైర్మన్ గా, శ్రీమతి గునిపే హేమలత ఆర్గనేజింగ్ ట్రష్టి గా " బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ "ను అయన జన్మదిన వేడుక సందర్భంగా సంస్థ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గునిపే విజయ సత్యానంద్ ఆధ్వర్యంలో రెవరెండ్ గునిపె విజయ్ రాజు, స్థానిక పాస్టర్ లు పాల్గొని ట్రస్ట్ ను ప్రారంభించి సేవలు వృద్ధి చేయాలన్నారు. రాబోయే ఏడాదికి చేసే సేవ కార్యక్రమం కు గాను ఏలూరు సుబ్రహ్మణ్యం తనవంతు 10 వేలు,,ఆచార్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి వి జి ప్రసాద్ 3వేలు, వైసీపీ నాయకులు రాయుడు ఆనంద్ 3వేలు, విజయ్ దర్పణ డెంటిల్ వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్ 2వేలు, విరాళం అందిస్తున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుభ్రహ్మణ్యం ప్రకటించారు.
ఈ కార్యక్రమం స్థానిక నాయకులు డాక్టర్ బి అజయ్ కుమార్, పి రాజీ కాకినాడ రూరల్ పెద్దాపురం సాంఘిక సంక్షేమ శాఖ వెల్ఫేర్ ఆఫీసర్ మేకల సత్యనందం, జనసేన నాయకులు పాండ్రంకి రాజు, వడ్డి శ్రీనివాస్,కొల్లాబత్తుల శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

**బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**




**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం :** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల డాక్టర్ లాంటివారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. నేటి దఫాలో మొత్తం 26,51,699 /- రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్టు సత్యానందరావు తెలిపారు.చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతీ ఒక్కరు యోగా సాధన చేసి శారీరక మానసిక ఆరోగ్యం పొందాలి

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ జూన్ 14:.** ప్రాచీన భారతీయ సాంప్ర దాయం యొక్క అమూల్య బహుమతి అయిన యోగ శారీరక ,మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి అత్యంత విశ్వసనీయ మార్గాలలో ఒకటి గా ఉద్భవించిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం ఉద్యోగులు సిబ్బం దితో స్థానిక బాలయోగి స్టేడియం నందు యోగ మాస్టర్ ట్రైనీస్ ద్వారా యోగాంధ్ర ట్రయల్ మాక్ డ్రిల్ నిర్వహించారు.యోగాంధ్ర మాస్టర్ ట్రైనీలు యోగా సనాలు వేస్తూ అందరితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేసి శారీరక మానసిక ఆరోగ్యం పొందా లని, యోగా సాధనకు రూపాయి ఖర్చు అవసరం లేకుండా చిన్నపాటి స్థలంలో సాధన చేస్తూ ప్రయోజనం పొందవచ్చునన్నారు. యోగా సాధన ద్వారా శారీరక శక్తి మెరు గుపడుతుందన్నారు. భారతీయ వారసత్వ సంపద యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించ డం మన దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. శారీరక రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు తప్పనిసరిగా యోగాసనాలను ఆచరిం చడం ఉత్తమ మార్గంగా ఎంచుకోవాలన్నారు రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి ని యోగ సాధన ద్వారా అధిగమించవచ్చునన్నారు నూతన శక్తి శరీరానికి యోగా ద్వారా లభిస్తుందన్నారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే వారి జీవితంలో యోగాసనాలు దివ్య ఔషధం వంటివన్నా రు.ఆరోగ్యకరమై న జీవితాన్ని సొంతం చేసుకు నేందుకు యోగాసనాలు సాధన ప్రధానమన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే యోగ అభ్యా సంతో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. భారత సంస్కృతిలో భాగమైన యోగాను ప్రతి ఇంటికి చేరువచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తో%శీ%ద న్నారు. యోగాంధ్ర ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బంది చేత చేయించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణమూ ర్తి జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి వెంక ట్రావు, ఆయుష్ వైద్యాధి కారిణి కె విజయ్ కుమారి యోగా మాస్టర్లు, ట్రైనీలు వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు




## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ - గోపాల స్వామి అన్నదాన పథకమునకు విరాళాల వెల్లువ



**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 14. విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ం% గోపాల స్వామి అన్నదాన పథకమునకు హైదరాబాద్ వాస్తవ్యులు భానోత్ శ్రవణ్ కుమార్ జయలక్ష్మి దంపతులు రూ. 25,116/- లు విరాళంగా, ర్యాలి గ్రామవాస్తవ్యులు తాడి నూకయ్య నాగలక్ష్మి దంపతులు రు. 10,200/- లు విరాళంగా, విశాఖపట్నం వాస్తవ్యులు మాదాబత్తుల యశ్వంత్ వారు రూ. 5,116/- లు విరాళంగా, హైదరాబాద్ వాస్తవ్యులు మోపిదేవి కృష్ణ మోహన్ ఉమాదేవి వారు రూ. 5,116/- లు విరాళంగా, నూజివీడు మండలం రావిచర్ల వాస్తవ్యులు లావు ఆనంద ధనకోటి ప్రసాదరావు వారు కుమారుని పేరున రూ. 5,116/- లు విరాళం గా సమర్పించియున్నారు. దాతలకు శ్రీ స్వామి వారి దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని ఆలయ కార్యవర్గ అధికారి తెలియజేశారు.

## మందేశ్వర(శనీశ్వర) స్వామి దేవస్థానం భక్త సందోహం ఆదాయం



**కొత్తపేట జూన్14. విశ్వం వాయిస్ న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకము లు ద్వారా రూ. 1,65,420/- లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 39,691/- లు మొత్తం వెరసి రూ. 2,05,111/- ఆదాయం వచ్చింది అని నల్లం సూర్య చక్రధర రావు,ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.



# నటిపై మరో కేసు.. ఈసారి ఏం చేసిందంటే?

కొన్నిరోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ క్లబ్‌లో నటి కల్పిక నానా హంగామా చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు ఈమెపై మరో కేసు నమోదైంది. ఇన్ స్టాలో తనని అసభ్య పదజాలంతో దూషించిందని కీర్తన అనే యువతి.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులని ఆశ్రయించింది. ఆన్ లైన్ వేదికగా తనని వేధిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలని కూడా కీర్తన.. పోలీసులకు అందించారు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్పిక గతంలో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు', 'పడిపడి లేచే మనసు' తదితర సినిమాల్లో సహాయ పాత్రలు చేసింది. ఓ మాదిరి గుర్తింపు తెచ్చుకుంది. కానీ గత రెండు మూడేళ్ల నుంచి ఈమెకు పెద్దగా అవకాశాలు రావట్లేదు. ఈ క్రమంలోనే కొన్నిరోజుల క్రితం ఓ క్లబ్‌లో తన పుట్టినరోజుని సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లి రచ్చ చేసింది. అదికాస్త పోలీసుల వరకు వెళ్లడంతో కేసు నమోదు చేశారు. అయితే కల్పిక వ్యవహారం చూస్తుంటే ఈమె ఏమైనా బిగ్‌బాస్ షోలో అడుగుపెడుతుందా అనే అనుమానం వస్తోంది. ఎందుకంటే గతేడాది కూడా ఇలానే ఆర్జే శేఖర్ బాషా.. రాజ్ తరుణ్-లావణ్య వ్యవహారంలో ఉన్నాడు. అలా ఇతడిపై పోలీసులు కేసు కూడా పెట్టారు. ఇది జరిగిన కొన్నిరోజులకే బిగ్‌బాస్ హౌసులో అడుగుపెట్టాడు. మరి కల్పిక కూడా ఇలా ఏమైనా చేస్తుందా అనేది చూడాలి?

# కేరళ క్రైమ్ ఫైల్స్ 2' స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

మలయాళంలో తెరకెక్కిన 'కేరళ క్రైమ్ ఫైల్స్: ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు' నుంచి మరో ట్రైలర్ విడుదలైంది. ఇదే సమయంలో విడుదల తేదీని ప్రకటించారు. తెలుగు వర్షన్ కూడా అందుబాటులో ఉంది. 2023లో జియో హాట్‌స్టార్ వేదికగా 'కేరళ క్రైమ్ ఫైల్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్‌గా దర్శకుడు అహ్మద్ కబీర్ తెరకెక్కించాడు. పార్ట్ 1లో ఒక్క మర్డర్ కేసుకు సంబంధించి చూపించాడు. పోలీసులకు సవాలుగా మారిన ఆ కేసును ఎలా పూర్తి చేస్తారనేది చాలా ఆసక్తిగా చెప్పాడు. అప్పుడు ఓటీటీలో మంచి ఆదరణ రావడంతో మేకర్స్ సీక్వెల్‌ను ప్లాన్ చేశారు. ఇప్పుడు పార్ట్2 కూడా క్రైమ్ కథాంశంతోనే నిర్మించారు. పలు మర్డర్ కేసులకు సంబంధించి పోలీసులు ఎలా చేధించారనేది దర్శకడు చెబుతున్నట్లు తెలుస్తోంది. అజు వర్గీస్, లాల్,నివాస్ వాలిక్కున్ను, జిన్జ్ షాన్, శ్రీజిత్ వంటి వారు ఇందులో నటించారు. జూన్ 20న జియోహాట్‌స్టార్‌లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ్, కన్నడలో కూడా



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com